




# అక్షర రేఖ

తెలుగు దినపత్రిక

Simultaneously Published from Adilabad

RNI NO. TELTEL /2012/44706

సోమవారం 6 అక్టోబర్ 2025 | Akshara Rekha Telugu Daily | వెల : రూ.2/- | సంపుటి : 13 | సంపుటి : 313 | పేజీలు : 8


## దగ్గు మందు తయారీపై బీ కేర్‌ఫుల్



- రాష్ట్రాలతో అత్యవసర సమావేశంలో కేంద్రం
- కోల్డ్రిఫ్ దగ్గు మందులో డీఈజీ పరిమితి కన్నా అధికం
- చిన్నారులకు దగ్గు మందు వాడాల్సిన అవసరం లేదు
- నిబంధనలు పాటించని కంపెనీల లైసెన్సులు రద్దు

3

## డార్జిలింగ్‌లో వరుణుడి బీభత్సం



- భారీ వర్షాలకు వరదలు, విరిగిపడ్డ కొండచరియలు
- వేర్వేరు ప్రాంతాల్లో 20 మంది దుర్మరణం
- ఒక్క మిరిక్ ప్రాంతంలోనే 11 మంది ప్రాణాలు కోల్పోగా ఏడుగురికి గాయాలు
- కొండచరియలు విరిగి పడడంతో పెద్ద సంఖ్యలో ఇళ్లు ధ్వంసం
- పలువురి ఆచూకీ గల్లంతు

5

# బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ నాటకాలు

- స్థానిక సంస్థలకు కాంగ్రెస్, బీఆర్ఎస్ చేసిన అన్యాయాలపై విస్తృత ప్రచారం చేయాలి
- బీజేపీ పదాధికారుల భేటీలో నిర్ణయం.. ఎంపీలు, ఎమ్మెల్యేలకు జిల్లాల బాధ్యతలు
- మనది టీం బీజేపీ

అధ్యక్షుడు రాంచందర్‌రావు..



హైదరాబాద్

రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు స్థానిక సంస్థలకు చేసిన అన్యాయాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని బీజేపీ నిర్ణయించింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వం నాటకాలాడుతోందని మండిపడింది. బీఆర్ఎస్ హయాంలో పంచాయతీలను నిర్వీర్యం చేసిన అంశాలతో పాటు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని క్షేత్రస్థాయిలో ఎండగట్టాలని - మిగతా 2లో



## దక్షిణాదిపై బీజేపీ వివక్ష

- ఉత్తర భారతంలో పండించే గోధు మలకు ధర ఎక్కువ ఉండడమే ఇందుకు నిదర్శనం
- 2014లో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒకేసారి అధికారంలోకి వచ్చాయి
- మాజీమంత్రి టి హరీశ్‌రావు



## వాయుసేన ముందు సవాల్

- స్టెల్త్ విమానాలపై ఎటూ తేల్చుకోలేని స్థితి
- చైనా వద్ద 300 జె-20 స్టెల్త్ విమానాలు.. జె-35ల తయారీలో బిజీ
- 2030 నాటికి పాక్‌కు జే-35లు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్న డ్రాగన్
- ఐదేళ్లలో ఇరు దేశాల నుంచీ పెను ముప్పు.. మన వద్ద ఉన్నవి రాఫెల్‌లే!
- ఏఎంసీఏ విమానాలు తయారుచేసుకోవాలన్నా మరో పదేళ్లు
- మనకున్న ప్రత్యామ్నాయాలు ఎఫ్ 35 లేదా ఎస్‌యూ 57లు కొనడమే
- ఎఫ్-35ల స్టెల్త్ సామర్థ్యం అద్భుతమే కానీ.. కొనాలంటేనే షరతులు
- వాటితో పోలిస్తే ఎస్‌యూ-57ల స్టెల్త్ సామర్థ్యం అంతంత మాత్రమే
- కొనాలన్నా అవి అందుబాటులోకి వచ్చేసరికి పదేళ్ల దాకా పట్టొచ్చు

3

## పారదర్శకత కోసం 17 మార్పులు

- బిహార్ అసెంబ్లీ ఎన్నికలతో షురూ.. ఇకపై దేశమంతటా అమలు
- అనుమానాలకు తావులేకుండా ఉండటానికే..
- ఒక్కో పోలింగ్ కేంద్రంలో 1,200 కంటే తక్కువ మంది ఓటర్లు
- ఈవీఎంలపై అభ్యర్థులు, పార్టీ గుర్తుల కలర్ ఫొటోలు
- ఓటర్లకు స్పష్టంగా కనిపించేలా పెద్ద అక్షరాలు
- మొబైల్ ఫోన్లు భద్రపర్చుకోవడానికి ప్రత్యేక గది
- వంద శాతం పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ కవరేజీ
- ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వెల్లడి

5






## నాలుగు పేర్లతో ఏఐసీసీకి జూబ్లీహిల్స్ లిస్ట్

- ఎన్నికల షెడ్యూల్ వచ్చిన తర్వాతే అభ్యర్థి ప్రకటన
- పోలింగ్ బూత్‌లవారీగా నేతలకు మీనాక్షి మార్గదర్శనం
- ఉప ఎన్నికల్లో గెలిచి తీరాలని స్పష్టీకరణ

హైదరాబాద్

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అభ్యర్థి ఎంపిక కోసం కాంగ్రెస్ పార్టీ షార్ట్‌లిస్ట్‌ను సిద్ధం చేసినట్టు తెలిసింది. ఆదివారం ప్రజా భవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సన్నాహక సమావేశంలో నలుగురి పేర్లతో కూడిన జాబితాను ఖరారు చేసినట్లు సమాచారం. పోటీ రేసులో దానం నాగేందర్, గడ్డం - మిగతా 2లో

# సస్పెన్స్!



### జీవో 9కి వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌పై నేడు విచారణ చేపట్టనున్న సర్వోన్నత న్యాయస్థానం

- బీసీ రిజర్వేషన్లపై తగ్గేది లేదు.. బలంగా వాదించండి
- సీనియర్ న్యాయవాదులతో సీఎం రేవంత్‌రెడ్డి
- అభిషేక్ సింఘ్వీ, సిద్ధార్థ్ దవేలతో ఫోన్‌లో మంతనాలు
- ఢిల్లీకి హుటాహుటిన భట్టివిక్రమార్క, పొన్నం, వాకిటి
- 42 శాతంపై కోర్టుల్లో ప్రతికూల స్పందన వస్తే పార్టీ పరంగా బీసీలకు ఆ మేరకు రిజర్వేషన్లు!

న్యూఢిల్లీ/హైదరాబాద్

తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశం సుప్రీంకోర్టుకు చేరింది. బీసీలకు రిజర్వేషన్లు పెంచుతూ తెలంగాణ ప్రభుత్వం సెప్టెంబరులో తీసుకొచ్చిన జీవో 9ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం సోమవారం విచారించనుంది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం సీనియర్ న్యాయవాదులు అభిషేక్ మనుసింఘ్వీ, సిద్ధార్థ్ దవేతో ఫోన్‌లో ప్రత్యేకంగా మంతనాలు జరిపారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అమలు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై హైకోర్టు గడువు, గవర్నర్, రాష్ట్రపతి వద్ద బిల్లుల పెండింగ్, రాష్ట్ర ప్రభుత్వాలకు జీవో 9ని తీసుకొచ్చే అధికారం తదితర అంశాలపై వారితో అరగంటకు పైగా చర్చించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, ఇందులో - మిగతా 2లో


# కండ్లపల్లి చెరువు కట్టను పరిశీలించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ని కలిసిన గంగపుత్రులు**
**మా జీవన ఆధారం ఈ చెరువే మమ్ములను మా కుటుంబాలను ఆదుకోండి అని వినతి పత్రం సమర్పణ.**




**జగిత్యాల టౌన్, అక్టోబర్05, అక్షర రేఖ న్యూస్** జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసిన జగిత్యాల పట్టణ వాణి నగర్,బీట్ బజార్, పురాణిపేట గంగపుత్ర సభ్యులు. జగిత్యాల కండ్లపల్లి పెద్ద చెరువు ఉప్పరీ పెట్ శివారు లో గల చెరువు కట్ట వర్షాల కారణంగా వరద ప్రవాహం పెరిగి కట్ట పగుళ్లు ఏర్పడి తెగిపోయే ప్రమాదం ఉంది అని ఆ కట్టను మరమ్మతులు చేసి బాగు చేయాలని గంగపుత్రులు వినతిపత్రాన్నిఅందజేయగా, తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ స్వయంగా వెళ్ళి పెద్ద చెరువు కట్టను పరిశీలించి, క్వాలిటీ కంట్రోల్, కన్స్ట్రక్షన్ ఎస్ఈ లు బుచ్చిరెడ్డి, జగదీశ్వర్ లతో పోన్ లో మాట్లాడి కట్ట పరిశీలించాలని, సమస్యను త్వరగా పరిష్కరించాలని, త్వరిత గతిన మరమ్మత్తు పనులు చేపట్టాలని ఫోన్ లో వారితో మాట్లాడారు. ఈ సందర్భంలో చెరువు కట్ట శివారు రైతులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు డా.సంజయ్ కుమార్ వెంట మాజీ కౌన్సిలర్ లు,గంగపుత్ర సంఘ సభ్యులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సూర్య దేవాలయములో పల్లకి సేవ



**జగిత్యాల, అక్టోబర్ 05, అక్షరరేఖ న్యూస్** జగిత్యాల పట్టణంలోని స్థానిక చింతకుంట చెరువు సమీపంలో కొలువై ఉన్న శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ ఘనంగా నిర్వహించారు. ఈ సూర్య భగవానుని విశిష్టతను ఆలయ అర్చకులు వివరిస్తూ ఆదివారం సూర్య భగవానుని ప్రత్యేక దినం ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది.అష్టమి పర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమములో ఫౌండర్,ఛైర్మెన్ డాక్టర్ వద్ద గట్ట రాజన్న,వోద్నాల శ్రీనివాస్, భారతాల రాజసాగర్, పెద్ది శ్రీనివాస్, మల్లారెడ్డి, ఎల్ల మెల్లి సత్యనారాయణ, మార మహేష్, యశ్వంత్, చెన్నూరి శ్రీధర్, సత్యనారయణ, అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## చెట్టుకు ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్య



**అక్షర్ రేఖ ప్రతినిధి యాచారం అక్టోబర్.5. 2025** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలోని ఓ యువకుడు బైపాస్ రోడ్డు సమీపంలో గడ్డం గణేష్ ( 36) అని యువకుడు చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య. మృతుడు నగరంలోని ఉస్మానియా ఆసుపత్రి ప్రైవేట్ చేశాడు. స్వస్థలం మంచాల మండల కేంద్రం కాగా. తన సమీప బంధువు ఇంట్లోనే ఉంటున్నాడు

## స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా వాయిదా

: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, అక్టోబర్ 05(అక్షర రేఖా న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికల విధుల్లో జిల్లా అధికారులు, సిబ్బంది నిమగ్నమై ఉన్నందున ఎన్నికల ప్రక్రియ ముగిసేవరకు జిల్లా అధికారులు అందుబాటులో ఉండరని మెదక్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికలు నిర్వహణలో భాగంగా ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికముగా వాయిదా వేయడం జరిగిందని, కేవలం హెల్ప్ డెస్క్ ద్వారా మాత్రమే ప్రజావాణి దరఖాస్తులు స్వీకరిస్తామని ఇట్టి విషయాన్ని ప్రజలు గమనించాలని సహకరించాలన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**తరిగోప్పుల (అక్షర రేఖ) అక్టోబర్: 05** మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ హైస్కూల్‌లో 2003-20004 పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 22 ఏళ్ల తరువాత ఒకరినొకరు పలుకరించుకుంటూ మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులకు పూలమాలలు వేసి జ్ఞాపికలను అందజేశారు. పూర్వ విద్యార్థులు గురువులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అనంతరం ఫోటోలు దిగి మధుర స్మృతులను నెమరువేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# శారద విద్యానిలయం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలి




**జగిత్యాల జిల్లా అక్టోబర్ 5 అక్షర రేఖ న్యూస్** జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక నాయీ బ్రాహ్మణ సంఘంలో శారద విద్యా నిలయం 2012- 2013 పదవతరగతి పూర్వ విద్యార్థులు అందరూ , చిన్న తనంలో వారికి విద్యా బుద్ధులు నేర్పించిన గురువులకు నమస్కారాలు చేసి, వారు చెప్పిన జీవిత విషయాలు విని, విద్యార్థులందరూ గురువులను శాలువాలతో సన్మానించారు. విద్యార్థులు అందరూ పాత విషయాలు గుర్తుచేసుకుంటూ ఆట పాటలతో ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఆచార్యులు గాలిపెల్లి ఈశ్వర్ కుమార్, రాంమోహన్, ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, విజయకుమార్, పూర్వ విద్యార్థులు సాయి, శ్రవణ్, వివేక్ గీత, గౌతమి, శరత్, నవ్య, సతీష్ లు పాల్గొన్నారు

# రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ వారి విజయ దశమి ఉత్సవాలు





**జగిత్యాల , అక్టోబర్ 5, అక్షరరేఖ న్యూస్** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు ఘనంగా జరుపుతున్నారు అందులో భాగంగా గణేష్ నగర్, భవాని నగర్, గోవింద్ పల్లి, కాలనీ లోని హిందు బంధువులు అందరు కలిసి గోవింద్ పల్లి బస్తీగా పరిగణించడం జరుగుతుందని అందులో భాగంగా 2025 అక్టోబర్05 ఆదివారం రోజున గోవిందపల్లి బస్తీలోని ఎల్జీ గార్డెన్ కళ్యాణ మండపంలో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల పండుగ ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బోయిన్ పల్లి శ్రీదర్ రావు, ప్రధాన వక్త గా సాయి మధుకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానవక్త సాయి మధుకర్ మాట్లాడుతూ హిందుత్వ రక్షణ, వ్యక్తి నిర్మాణం,ఆర్ఎస్ఎస్ యొక్క ధ్యేయమని, ఐదు అంశాలను లక్ష్యంగా తీసుకొని , ప్రధాన వక్త ప్రసంగించారు. 1) కుటుంబాలు కలిసి ఉండాలని,2) పర్యావరణ పరిరక్షణ, 3) పౌరుల విధులు గుర్తు చేయడం, 4) సార్వజనీన పండుగలు నిర్వహించడం, 5) దేశ సమగ్రత కాపాడుకోవడం పురస్కరించుకొని ప్రధాన వ్యక్త చక్కగా ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎల్జి గార్డెన్ అధినేత కొక్కుల రమేష్, తవుటు రామచంద్రం ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పౌరులు పాల్గొన్నారు.

# ఎంపీటీసీ టికెట్ పై బిఆర్ఎస్ యువ నాయకుడు జైపాల్



**తరిగొప్పుల(అక్షర రేఖ) అక్టోబర్:05** మండల కేంద్రానికి చెందిన యువ నాయకుడు చింతల జైపాల్ బిఆర్ఎస్ పార్టీ తరపున ఎంపీటీసీ టికెట్‌పై బలమైన ఆశలు వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలో చురుకైన కార్యకర్తగా, ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండే నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. తరిగొప్పుల ఎంపీటీసీ 1 స్థానానికి బిఆర్ఎస్ పార్టీ నుండి మొత్తం ఏడుగురు అభ్యర్థులు తమ అప్లికేషన్లు సమర్పించారు. వీరిలో పద్దం సారయ్య, యాటెల్లి ఉప్పలయ్య, చింతల జైపాల్, సిరిగిరి కుమార్, దామేరా ప్రభుదాసు, భాస్కర్, సృజన్ కుమార్ ఉన్నారు. వీరిలో చింతల జైపాల్ యువ నాయకుడిగా, ప్రజల్లో చురుకైన కార్యకర్తగా గుర్తింపు పొందుతున్నారు. యువతతో మమేకమై గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న జైపాల్, పార్టీ కార్యకలాపాల్లో నిరంతరం శ్రద్ధ చూపుతున్నారు. ప్రజలతో సన్నిహితంగా మెలుగుతూ, అవసర సమయాల్లో సహాయం అందించడంలో ముందుంటారు. పార్టీ సీనియర్ నాయకుల సపోర్ట్‌తో పాటు, మిత్ర పార్టీ నేతలతో మంచి పరిచయాలు కలిగి ఉన్న జైపాల్, తరిగొప్పుల ఎంపీటీసీ స్థానానికి బలమైన పోటీదారుడిగా కనిపిస్తున్నారు. గ్రామస్థుల దృష్టి ఇప్పుడు చింతల జైపాల్ వైపు ఉందని స్థానికులు అభిప్రాయపడ్డారు. ప్రజల్లో మంచి గుర్తింపు పొందిన యువ నాయకుడిగా, అభివృద్ధి పట్ల అంకితభావంతో ముందుకు సాగుతున్న జైపాల్ మాట్లాడుతూ రాజకీయాల్లో యువత ముందుకు రావాలి. సమాజ మార్పు కోసం, గ్రామాభివృద్ధి కోసం కొత్త ఆలోచనలు, నూతన ఉత్సాహం తీసుకురావడం యువత చేతిలోనే సాధ్యం అని తెలిపారు.

## ప్రొఫెసర్ కంచ ఐలయ్య షెపర్డ్ జన్మదిన సందర్భంగా ప్రత్యేక సత్కారం



**అక్షర రేఖ - తర్నాకా - అక్టోబర్ 5 :** భారతదేశానికి చెందిన ప్రముఖ రాజకీయ సిద్ధాంతకర్త, రచయిత మరియు దళిత హక్కుల ఉద్యమకారుడైన ప్రొఫెసర్ కంచ ఐలయ్య షెపర్డ్ గారు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో రాజకీయ శాస్త్ర విభాగంలో ప్రొఫెసర్‌గా, అలాగే మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీలోని "సామాజిక విసర్జన మరియు సమన్వయ విధానాల అధ్యయన కేంద్రం" (సామాజిక మినహాయింపు మరియు సమ్మిళిత విధానం అధ్యయన కేంద్రం) డైరెక్టర్‌గా సేవలందించారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని ఏఐసీసీ ఒబిసి సలహా కమిటీ సభ్యత్వం లభించిన సందర్భంగా, ప్రొఫెసర్ రాం సింగ్ గారు స్వయంగా చేతితో చిత్రించిన ప్రొఫెసర్ కంచ ఐలయ్య షెపర్డ్ గారి చిత్రపటంను బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ సునీల్ ఆనంద్, డాక్టర్ ప్రతాప్ దేవరకొండ గారు పాల్గొని, కంచ ఐలయ్య షెపర్డ్ గారు రచించిన పుస్తకాల ప్రాముఖ్యతను, ఆయన సామాజిక ఆలోచనలను స్మరించుకున్నారు. సమాజంలోని వెనుకబడిన వర్గాల సాధికారత కోసం ఆయన చేసిన సేవలను అందరూ అభినందించారు.

## ఎన్నికల కోడ్ దృశ్యా జగిత్యాల జిల్లాలో ప్రజావాణి కార్యక్రమం రద్దు



**జగిత్యాల, అక్టోబర్ 05, అక్షరరేఖ న్యూస్** జగిత్యాల కలెక్టరేట్ లో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి వినతులను స్వీకరించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం రద్దయిన విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ ముగిసేంతవరకు ప్రజావాణి కార్యక్రమము ఉండదని పేర్కొన్నారు.ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా కొనసాగిస్తామని కలెక్టర్ ప్రకటనలో వెల్లడించారు.

## బిఆర్ఎస్ పార్టీ.ముఖ్య కార్యకర్తల సమావేశం సాయి శరణం ఫంక్షన్ హాల్ లో



**అక్షర రేఖ ప్రతినిధి యాచారం అక్టోబర్.5. 2025** రంగారెడ్డి జిల్లా యాచారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది స్థానిక సంస్థ ఎన్నికలు రాబోతున్నాయని ఈ సందర్భంగా మండల కేంద్రంలో . పార్టీ కుటుంబ కుటుంబ సభ్యుల సమావేశం నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఎంపీటీసీ. జెడ్పీటీసీ .సర్పంచ్ .వార్డ్ సభ్యుల ఎన్నికలపై చర్చించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో యాచారం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా చింతోజు నాగేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు..

పదివేల రూపాయలతో గోశాలకు గ్రాసం..
సేవా తత్పరుడు నాగేశ్వరరావు..
డాక్టర్ కాపామురళీకృష్ణ




**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ వైరా అక్టోబర్ 5** వైరా లయన్స్ క్లబ్ మరియు గ్రీటివిజన్ క్లబ్ ఆధ్వర్యంలో వైరా సాయిబాబా మందిరంలో జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి ద్రాతృత్యంతో వైరా లోని వేద పాఠశాల దగ్గర ఉన్న గోశాలకు రూ 10000 ల గ్రాసం తౌడును లయన్స్ క్లబ్బుల అధ్యక్షులు వై బుచ్చి రామారావు జాలా పుల్లారావు ఆధ్వర్యంలో ముఖ్య అతిథి ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ చేతుల మీదుగా ఆదివారం లయన్స్ సభ్యుల మధ్య సాయిబాబా మందిరంలో అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ సేవా మార్గంలో నాగేశ్వరరావు చూపిన సేవలు మరువలేనివని వారి ద్రాతృత్యంతో ఈరోజు గోశాలకు గ్రాసం పంపించడం అభినందనీయమని అన్నారు క్లబ్బులో అందరికీ చేదోడు వాదోడుగా ఉంటూ సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ సేవలందిస్తున్నారని ఆయన కొనియాడారు అనంతరం కేక్ కటింగ్ చేసి లయన్స్ సభ్యులందరూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు క్లబ్బు అధ్యక్షులు సభ్యులు మిత్రులు శ్రేయోభిలాషులు కుటుంబ సభ్యులు అనంతరం ఘనంగా చింతోజు నాగేశ్వరరావు సీత దంపతులను సన్మానించారు ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు జిల్లా విజన్ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు క్లబ్బుల సెక్రటరీలు చెరుకూరి శ్రీనివాసరావు గంగవరపు కిషన్ రాయి కోశాధికారులు గద్దె నీరజ ఉయ్యూరి రామకృష్ణ జిల్లా కమిటీ సభ్యులు తోటకూర శ్రీకాంత్ లయన్స్ సభ్యులు డాక్టర్ దారెల్లి కోటయ్య రాయపూడి వెంకటేష్ కన్యదారి హనుమాయమ్మ కట్ల సురేష్ రంగా సత్యనారాయణ నంబూరి రామారావుసాయిబాబా మందిర కమిటీ కోశాధికారి లగడపాటి బోస్ కమిటీ సభ్యులు నల్లమోతు వెంకటేశ్వరరావు మిద్దె సుబ్బారావు మాదినేని దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గురువే జ్ఞానజ్యోతి సమాజాన్ని వెలిగించే శాశ్వత శక్తి!"

ుగురువు చూపే వెలుగు  మానవతా మార్గానికి దీప్తి

**జగిత్యాల, అక్టోబర్ 05,అక్షరరేఖ న్యూస్** ప్రతి సంవత్సరం అక్టోబర్ 5న జరుపుకునే ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం, మానవాళికి జ్ఞానరూప కాంతిని ప్రసాదించిన గురువుల పట్ల మనసారా కృతజ్ఞత వ్యక్తం చేసే పావన సందర్భం. ఇది కేవలం బోధనా రంగానికి మాత్రమే పరిమితమైన రోజు కాదు, మానవ చైతన్యాన్ని మేల్కొలిపిన దివ్యచైతన్యుల పట్ల సమర్పణ చేసే ఆత్మదినం. భారత సనాతన ధర్మంలో గురువు స్థానాన్ని దైవతత్వంతో సమానంగా ప్రతిష్ఠించారు. వేదములు, ఉపనిషత్తులు, స్మృతులు సమగ్రంగా "గురుర్ బ్రహ్మ గురుర్ విష్ణుః గురుర్ దేవో మహేశ్వరః, గురుః సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః" అని చెప్పి గురువుని పరబ్రహ్మ స్వరూపుడిగా స్థాపించాయి. ఈ వాక్యమంతా గురువు దివ్యస్థితిని, ఆయన ద్వారా జ్ఞానం ఎలా విశ్వాన్నే ప్రస్ఫుట పరుస్తుందో మనకు తెలిపేది. భారతీయ సంస్కృతిలో గురుశిష్య సంప్రదాయం మానవ చరిత్రలోనే ప్రాచీనమైనదిగా నిలిచింది. తల్లిదండ్రులు శరీరాన్ని ప్రసాదిస్తే, గురువు మనసుకు దిశను చూపుతాడు. గురువు అనే పదం "గు" అనే అంధకారాన్ని, "రు" అనే వెలుగును సూచిస్తుంది. అంటే అజ్ఞాన చీకటిని తొలగించి జ్ఞాన దీపాన్ని వెలిగించేవాడు గురువు. ఈ సత్యమే గురువు సాక్షాత్ చైతన్య స్వరూపుడని ధృవీకరిస్తుంది. వేదాలు, పురాణాలు, ఇతిహాసాలు గురువు ప్రభావాన్ని యుగాలుగా స్ఫురింపజేశాయి. మహాభారతంలోని ద్రోణాచార్యుడు, వశిష్ఠుడు, వామదేవుడు, శుకాచార్యుడు, సాందీపనిగురు వంటి మహనీయులు తమ శిష్యుల ద్వారా సమాజ నిర్మాణాన్ని శాశ్వతంగా మలిచారు. శ్రీకృష్ణుడు తన గురువుగా సాందీపనిని ఆరాధించాడుబీ అదే గురుభక్తి ఆయనలోని జ్ఞానాన్ని గీతారూపంలో ప్రపంచానికి అందించే స్ఫూర్తిగా మారింది. తైత్తిరీయ ఉపనిషత్తు "మాతృ దేవో భవ, పితృ దేవో భవ, ఆచార్య దేవో భవ" అని స్పష్టంగా చెప్పి గురువు స్థానం తల్లి తండ్రుల సమానమని ప్రకటించింది.

గురువు లేకుండా దేవుని జ్ఞానం పొందలేమన్నది "గురు కృపా హి కేవలం" అనే శాస్త్రవాక్య సారాంశం. గురువు దయ లేకపోతే విద్య నిర్జీవంగా మారుతుంది. నేటి యుగంలో కూడా ఈ గురుప్రతిపత్తి శాశ్వతమే. ఇప్పుడు ఉపాధ్యాయుడు పాఠాలు చెప్పేవాడు కాదు, విలువలను బోధించే మనో వైద్యుడు. సనాతన ధర్మం పేర్కొన్న గురువు లక్షణాలు  శాంతి, దయ, సహనం, ఆత్మనిగ్రహం, జ్ఞానశక్తి, త్యాగం, సమభావం ఇవే విద్యార్థి జీవితాన్ని మార్చగల శక్తులు. ఉపనిషత్తులు "ఆచార్య వాన్పురుషో వేద" అని చెప్పినట్లు గురువు వాక్యమే వేదమవుతుంది. గురువు మాటలు శిష్యుని జీవితానికి దిశానిర్దేశం చేస్తాయి, ఆయన చూపే దారి మనసులోని అజ్ఞాన చీకటిని తొలగిస్తుంది. విద్య అనేది వృత్తి కాదు, యజ్ఞం. గురువు ఆ యజ్ఞానికి యజమానుడు. తన జ్ఞానాన్ని సమాజానికి అర్పించడం ఆయన త్యాగం. పాశ్చాత్య విద్యా విధానంలో గురు–శిష్య సంబంధం బోధనా బంధం మాత్రమే అయినా, భారతీయ సంప్రదాయంలో అది ఆధ్యాత్మిక సంబంధం. గౌతమ బుద్ధుడు తన శిష్యులకు చూపిన ధర్మమార్గం, శ్రీరామానుజాచార్యుడి త్యాగం, శ్రీశంకరాచార్యుడి ఉపదేశం  ఇవన్నీ గురుత్వదీపం నిత్యంగా వెలిగించే ఉదాహరణలు. గురువు చూపే దారి విద్యార్థి జీవితాన్ని కేవలం ఉద్యోగ మార్గంలో కాదు, ధర్మమార్గంలో నడిపిస్తుంది. ఆధునిక యంత్రాలు జ్ఞానం నేర్పగలవు కానీ జ్ఞానానికి ఆత్మను నింపేది గురువే. అదే సనాతన సత్యం. ప్రతి విద్యార్థి, ప్రతి పౌరుడు తన జీవిత మార్గదర్శకుడైన గురువుకి వందనం చేయాలి. ఎందుకంటే గురువు సమాజాన్ని పాలించడు, సంస్కరిస్తాడుబీ ఆయన చేతుల్లోనే మానవత్వం ఆవిర్భవిస్తుంది. గురువు స్మరణ అంటే వినమ్రతతో విశ్వాసంతో శ్రద్ధను కలిగి ఉండడం విద్యార్థి నిజమైన అర్హత. సూత్రాన్నే. గురువు పట్ల శ్రద్ధ లేకపోతే విద్యా ప్రకాశం చీకటిలో కలిసిపోతుంది. మన భారతీయ సంస్కృతిలో గురుపూజ కేవలం ఆచారం కాదు, అది జీవన సిద్ధాంతం.



గురువు అనుగ్రహమే మానవజీవితానికి ఆత్మదీపం. అందుకే ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం రోజున మనం ప్రతి గురువుకు నమస్కరించాలి. ఆయన మనలోని మానవత్వాన్ని మేల్కొలిపి, సమాజాన్ని శాంతి ధర్మ మార్గంలో నడిపిస్తాడు. గురువు పుస్తకం కాదు, జీవమంత్రం. ఆయన చూపే వెలుగు మానవ చరిత్రను పునఃరచిస్తుంది. గురువు పాదసేవ ధర్మమే మానవజీవిత యజ్ఞం. గురువు లేకపోతే విద్య ఉండదు, విద్య లేకపోతే జ్ఞానం ఉండదు, జ్ఞానం లేకపోతే మానవత్వం ఉండదు. గురువు స్మరణే జీవన దీక్ష  గురువు మార్గమే మానవతా మార్గం! ప్రొఫెసర్ డా. గంప విజయకుమార్ అధ్యక్షులు, అసోసియేషన్ ఆఫ్ కమ్యూనిటీ ఫార్మసిస్ట్స్ ఆఫ్ ఇండియా, తెలంగాణ రాష్ట్రం ఖజాంచి, ఇండియన్ ఫార్మసీ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్, తెలంగాణ రాష్ట్రం ఐపిజిఎ ప్రొఫెషనల్ ఎక్సలెన్స్ అవార్డు గ్రహీత


## మాల మహానాడు ఆధ్వర్యంలో  గడ్డం వెంకటస్వామి ( కాక) 96వ జయంతి కార్యక్రమం ,

ఘనంగా కాక 96వ జయంతి  ,




**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ అక్టోబర్ 5 భద్రాచలం టౌన్/** మాల మహానాడు ఆధ్వర్యంలో గడ్డం వెంకటస్వామి( కాక) 96వ జయంతి కార్యక్రమాన్ని స్థానిక భద్రాచలంలోని సరోజ వృద్ధాశ్రమం వికలాంగుల ఆశ్రమంలో నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాల మహానాడు జిల్లా జనరల్ సెక్రెటరీ అల్లాడి పౌల్ రాజ్, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంఛార్జి దామల సత్యం లు పాల్గొని అనంతరం వారు కేక్ కట్ చేసి కాక జయంతి శుభాకాంక్షలు తెలియజేసినారు, అనంతరం జరిగిన కార్యక్రమంలో వృద్ధులకు వికలాంగులకు పళ్ళు బ్రెడ్డు పంచినారు, అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ...కాకా యొక్క సేవలను కొనియాడారు, కాక హైదరాబాద్ నగరం లో లక్షల గుడిసెలు వేయించి గుడిసెల వెంకటస్వామి అని పేరు తెచ్చుకున్నారని ,కొనియాడారు, కాక కాంగ్రెస్ పార్టీలో అనేక పదవులను ఉంది కాంగ్రెస్ పార్టీలో లేబర్ మినిస్టర్గా కార్మికులకు అనేక రైతులను కల్పించిన ఘనత కాకదని వారు కొనియాడారు, ఇప్పుడు వారి తనయుడు వివేక్ కూడా కార్మికులకు రాయితీలు కార్మికుల యొక్క హక్కులను కల్పించాలని ఈ సందర్భంగా వారు తెలియజేసినారు, రాబోయే కాలంలో కాక వారసులుగా వివేక్ ,వినోద్,  వారి తనయుడు వంశీ, వారు కూడా మాలల యొక్క ఉన్నతికి తోడ్పడుతూ ఈ రాష్ట్రంలో మాలలకు జరుగుతున్న అన్యాయాన్ని అడ్డుకునే విధంగా రాబోయే రోజుల్లో తగిన చర్యలు తీసుకోవడానికి తగిన కార్యక్రమాలు నిర్వహించటానికి వారు ముందు ఉంటారని మాలల ఉనికిని మాలల హక్కులను కాపాడటానికి మేము ముందు వరుసలో ఉంటాం అంటూ వారి యొక్క ఆలోచనలు తెలియజేస్తాడు, ఈ కార్యక్రమంలో మహానాడు నాయకులు అల్లాడి పౌల్ రాజ్, దామాల సత్యం, బుయ్యన వీరబాబు , దేగల శివ, జయరాజు, శాంతిరాజ్, పుట్టి రవి, చీకటి దసింబాద్ మరియు  ఆశ్రమం నిర్వాహకులు వృద్ధులు వికలాంగులు తదితరులు పాల్గొన్నారు,

## నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న తుమ్మల యుగంధర్, వడ్డెబోయిన దంపతులు..





**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ అక్టోబర్ 5** ఖమ్మం నగరంలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్ నందు జరిగిన బండారు శ్రీనివాసరావు విజయలక్ష్మి కుమార్తె జ్యోతిక, వెంకటేష్ నిశ్చితార్థ వేడుకలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు. తుమ్మల యుగంధర్, మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు  వడ్డెబోయిన ఇందిర నరసింహారావు దంపతులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కాంగ్రెస్ నాయకులు నాగండ్ల దీపక్ చౌదరి, బిసి సెల్ నాయకులు బాణాల లక్ష్మణ్, మైనార్టీ నాయకులు ఆశ్రిఫ్, కమటం రఘు, 25వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు దాసరి పూర్ణ, నాగిశెట్టి రాధాకృష్ణ, నోముల శ్రీను, డివిజన్ నాయకులు ఎలగందుల శ్రీనివాసరావు, రామారావు, ఎర్రగుంట ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గుంతేటి వీరభద్రయ్య జన్మదిన వేడుక



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ అక్టోబర్ 5  ఖమ్మం టౌన్** ఖమ్మం జిల్లా దళిత ఉద్యమ నాయకులు మాల మహానాడు రాష్ట్ర నాయకులు గుంతేటి వీరభద్రయ్య జన్మదిన వేడుక వారి స్వగృహంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రముఖ పాత్రికేయులు అబ్దుల్ కలాం, మదర్ తెరిసా అవార్డు గ్రహీత డాక్టర్ మోటపోతుల బాబురావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో బాబురావు మాట్లాడుతూ దళితుల కోసం అహర్నిశలు తమ జీవితాన్ని త్యాగం చేసిన త్యాగశీలి అనేక పోరాటాలతో ఎస్సీలకు ఎక్కడ ఏ సమస్య ఉన్న వారి సమస్యలను పరిష్కరించడంలో ముందున్నా టువంటి వ్యక్తి అహర్నిశలు దళితుల సంక్షేమం కోసం పాటుపడేటటువంటి వ్యక్తి గుంతేటి వీరభద్రయ్య అని బాబురావు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు నిరుడు రాంబాబు, చింతల రవి, కరాటే వేణు, ఖమ్మం జిల్లా మాల మహానాడు ప్రచార కార్యదర్శి పాగ యోనా తదితరులు పాల్గొని గుంతేటి వీరభద్రయ్య కు కొప్పుల రామారావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

## వైభవంగా దుర్గామాత శోభాయాత్ర ఆడిపాడిన మహిళలు

**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్** అక్టోబర్ 05  కొత్తగూడెం ఖమ్మం నగర పాలక సంస్థ 14వ డివిజన్ కొత్తగూడెంలో కన్నుల పండుగగా దుర్గా మాత శోభాయాత్ర వైభవంగా జరిగింది. దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని శ్రీ దేవీ నవరాత్రుల ఉత్సవ కమిటి ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్ వేడుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. భక్తి శ్రద్ధలతో నవరాత్రులు భక్తులతో పూజలందుకున్న దుర్గా మాత నేడు గంగవడికి శోభాయాత్రగా మహిళలు డిజె చప్పుళ్ళతో పెద్ద సంఖ్యలో కొత్తగూడెం డివిజన్ ప్రజలు మహిళలు పాల్గొన్నారని తెలిపారు. అమ్మవారి శోభాయాత్ర కొత్తగూడెం 14వ డివిజన్ పురవీధుల్లో ఊరేగింపు కొనసాగింది. ప్రతి ఇంటి ముందు మహిళలు అమ్మవారికి హారతి ఇచ్చి కొబ్బరికాయలు కొట్టారని అమ్మవారి ఆశిష్సులు పొందారని అన్నారు. ఖమ్మం 14వ డివిజన్ కొత్తగూడెం సిపిఐ శాఖ కార్యాలయం ఎదుట దేవి శరన్నవరాత్రులు, బతుకమ్మ సంబరాలు అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రాంత ప్రజలు గత అనేక సంవత్సరాల నుండి నిర్వహించుకుంటున్నారని  ఈ కార్యక్రమాల్లో కొత్తగూడెం ప్రాంత మహిళలతో పాటు పురుషులతో కలిసి ఘనంగా దేవి శరన్నవరాత్రులు, బతుకమ్మ సంబరాలు నిర్వహిస్తున్నామని అన్నారు. దుర్గా మాత శోభాయాత్రలో ముదిరాజ్ మహా సభ ఖమ్మం జిల్లా అధ్యక్షులు రావుల హనుమంతరావు, బుడిగ వెంకన్న, చాగంటి వెంకట నరసయ్య, మాకనబోయిన



నాగేశ్వరరావు, పోతురాజు వెంకటేశ్వర్లు, చింతకాయల లక్ష్మీనారాయణ, గొడుగు రాము, పర్వత సైదులు, చింతకాయల హనుమంతరావు, పగడాల శ్రీను, బుడిగ ఉపేందర్, పగడాల శ్రీను, జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు, అమరారపు  నాగయ్య, భూమా రామ్మూర్తి, పగడాల వెంకటేశ్వర్ల, అమరారపు  ఉపేందర్, తోట నవీన్, నాగటి నరేష్, లింగన  బోయిన బాబు, దంతాల శ్రీకాంత్ లక్కా రేణుక, అమరారపు వెంకటమ్మ, చాగంటి వెంకట నరసమ్మ, దంతాల సుశీల, కటికల ఉపేంద్ర, మాకనబోయిన పార్వతి, నాగటి ఆదిలక్ష్మి, గొడుగు మధు, పోతురాజు చంటి, తోట ఉపేందర్, షేక్ అమీన్ బి, పగడాల నాగమణి, పావని, చింతకాయల పద్మ, కోలా ఎల్లయ్య, కాంపాటి హనుమంతరావు, పర్వత లక్ష్మి, భూమా సాయి, భూమా పర్వత శంకర్, షేక్ ఖాసింబీ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి  కి ఘన నివాళులర్పించిన విజయ బాయి



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ అక్టోబర్ 5** మాజీ మంత్రివర్యులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి (73) అక్టోబర్1న అకాల మరణం కాంగ్రెస్ నాయకులను అభిమానులను శోకసముద్రంలో ముంచేసింది వారు సూర్యపేట నుంచి తుంగతుర్తి నుంచి ఐదు సార్లు ఎమ్మెల్యేగా వైయస్సార్ క్యాబినెట్లో ఒకసారి ఐటీ మినిస్టర్ గా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఎన్నో సేవా కార్యక్రమాలు వారి



అనుభవంతో ప్రజలకు అందించారు వారి మరణం కాంగ్రెస్ పార్టీకి అభిమానులకు తీవ్ర బాధాకరం వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పిస్తూ సంతాపం ప్రకటించిన. కాంగ్రెస్ పార్టీ నాయకురాలు బానోత్ విజయ బాయి

## జగిత్యాల  ముదిరాజ్ కుల సంఘ నూతన కార్యవర్గం ఎంపిక

జగిత్యాల టౌన్, అక్టోబర్ 5,(అక్షర రేఖ జగిత్యాల పట్టణంలోని ముదిరాజ్ కుల సంఘ నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేసుకున్నారు. అధ్యక్షులు గా దగ్గు గంగయ్య, ఉపాధ్యక్షులు, దండ వేణి రాజయ్య, ప్రధాన కార్యదర్శి, రాయిల్ల మల్లికార్జున , క్యాషియర్ గండి రాజయ్య, సంయుక్త కార్యదర్శి,



తెలు కాంతన్న, ముఖ్య సలహాదారుగా ఎర్రవేణి ఆశలు,డైరెక్టర్లుగా స్వామి, రాజేష్, శంకర్ నియమితులు అయ్యారు. నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ కుల సంఘ అభివృద్ధి కి పాటుపడతామని ఎటువంటి భేదాభిప్రాయాలు లేకుండా  మెలుగుతామని ప్రతిజ్ఞ చేశారు.

## స్థానిక సంస్థల్లో ఏడు మండలాల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి

ఎమ్మెల్యే కడియం శ్రీహరి




**రఘునాథపల్లి/( అక్షర రేఖ అక్టోబర్:5** రఘునాథపల్లి . స్థానిక సంస్థలలో కార్యకర్తలు సైనికుల పనిచేయాలి  ఎమ్మెల్యే కడియం శ్రీహరి. ఆదివారం నిడిగొండ  సత్యసాయి కన్వెన్షన్ హాల్లో జరిగిన నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ నిర్దేశించిన వ్యక్తులను స్థానిక నాయకులు గెలిపించి తీరాలని ఎవరైనా స్థానిక మనస్పర్ధలను దృష్టిలో పెట్టుకొని పార్టీ నిర్దేశించిన వ్యక్తులను ప్రయత్నిస్తే వారు కడియం శ్రీహరి దృష్టిలో ఉంటారని ఘాటుగా హెచ్చరించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం పార్టీ మారి కాంగ్రెస్ పార్టీ కోసం అధిష్టానంతో కొట్లాడి నియోజకవర్గానికి రాష్ట్రంలో ఏ ఎమ్మెల్యే తేననటువంటి   సుమారు 1000 కోట్ల నిధులను తీసుకొచ్చి అభివృద్ధి చేయుటకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి, ముఖ్య అతిథి వరంగల్ ఎంపీ కడియం కావ్య, జనగామ గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చంద్ర రెడ్డి, మాజీ జెడ్పిటిసిలు వంశీ చందర్ రెడ్డి, బొల్లం అజయ్ మణికంఠ, తదితరులు పాల్గొన్నారు

## మల్లవరంలో ఊటవాగుకి రోడ్డు, బ్రిడ్జి నిర్మించాలని రైతులు వినూత్న నిరసన..

పొలాలకు వెళ్లాలంటే తీవ్ర అవస్థలు పడుతున్న అన్నదాతలు..

కలెక్టర్, మంత్రులకు వినతులు అందజేత..

శాశ్వత పరిష్కారం చూపాలని రైతులు ఆందోళన..



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ తల్లాడ అక్టోబర్ 5** తల్లాడ మండలంలోని మల్లవరం గ్రామంలో పొలాలకు వెళ్లే ఊటవాగుకు రోడ్డు, బ్రిడ్జి నిర్మాణాలు చేపట్టాలని ఆదివారం ఆ గ్రామ రైతులు వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. గ్రామ సమీపంలో ఉన్న ఆ ఊటవాగులోకి దిగి ఎలా వెళ్లాలంటూ ప్రశ్నిస్తున్నారు. ఓట్లు కోసం నిత్యం తిరిగే నేతలు రైతుల సమస్యలను పరిష్కరించడంలో తీవ్రంగా వైఫల్యం చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ గ్రామంలో ప్రధాన సమస్య అయిన ఈ సమస్యను పరిష్కరించేంతవరకు ఓట్లు కూడా వేసేందుకు ముందుకు రామని భీష్మించుకుని కూర్చునే పరిస్థితి నెలకొంది. వివరాలు ప్రకారం.. మల్లవరం గ్రామం నుండి లోల్లూరుగూడెం తో పాటు పరిసర  పొలాలకు వెళ్లాలంటే రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఆ వాగు కింద వందలాది ఎకరాలు సాగు విస్తీర్ణం జరుగుతాయి. అయితే వాగు ఉండటం వల్ల రైతులు అటువైపు వెళ్లేందుకు వాగులో నీరు ఉండటం వల్ల వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. అదే కాకుండా మహిళ రైతులు అయితే చెప్పలేని పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో ఆ గ్రామానికి చెందిన అనేక మంది రైతులు ఇటీవల జిల్లా కలెక్టర్ అనుదీప్ తో పాటు మంత్రులకు, ఎమ్మెల్యేలకు ఈ ప్రధాన సమస్యను పరిష్కరించాలని వినతి పత్రాలు అందించారు. అయినా కూడా సమస్య పరిష్కారం కాలేదు. దీంతో మల్లవరం గ్రామ రైతులు ఆ వాగులోకి దిగి నిరసన వ్యక్తం చేశారు. ఈ సమస్యను పరిష్కరిస్తేనే ఓట్లు వేస్తామని అంటున్నారు. రైతులకు న్యాయం చేస్తామని చెబుతున్న నేతలు ఈ సమస్యను పరిష్కరించడంలో వెనకడుగు వేస్తున్నారని తెలియజేస్తున్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, అధికారులు కల్పించుకొని ఈ ప్రధాన సమస్యను పరిష్కరించాలని, లేనిపక్షంలో రానున్న రోజుల్లో ఆందోళనలు ఉధృతం రైతులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పైన మెరుగు.. లోన మురుగు..

## కంపుకొడుతున్న నిర్మల్ కలెక్టరేట్ కార్యాలయం

**నిర్వహణ లేక దుర్గంధ భరితంగా మరుగుదొడ్లు**

**కోతులు, పాములతో ఉద్యోగుల సహవాసం**

**అస్తవ్యస్తంగా పార్కింగ్**

**కార్యాలయ కారిడార్లలో అపరిశుభ్రత**

**సాధారణ ప్రజలకు తప్పని నీటి తిప్పలు**

**పట్టించుకోని ఉన్నతాధికారులు**





**నిర్మల్ :** నిర్మల్ జిల్లా సమీకృత కార్యాలయ భవన సముదాయం కంపు కొడుతున్నది. బీఆర్ఎస్ హయాంలో కోట్లాది రూపాయలు వెచ్చించి జీ ప్లస్ టూ విధానంలో అన్ని హంగులతో సర్వాంగ సుందరంగా నిర్మించిన భవనాలు నిర్వహణ లేక దుర్గంధం వెదజల్లుతున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం నిధుల కొరతతో నిర్వహణ సక్రమంగా చేయించలేక పోతున్నది. దీంతో కార్యాలయ ఉద్యోగులతోపాటు వివిధ పనుల నిమిత్తం వచ్చే సాధారణ ప్రజలు అవస్థలు పడుతున్నారు. నిర్మల్ కలెక్టరేట్ సముదాయంలో దాదాపు 57 శాఖల కార్యాలయాలు ఉండగా.. దాదాపు 1,000 మందికి పైగా ఉద్యోగులు పని చేస్తున్నారు. మొత్తానికి కలెక్టరేట్ సముదాయ భవనం రెండేళ్లలోనే 'పైన మెరుగు.. లోపల మురుగు' అన్న చందంగా మారిందని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. కలెక్టరేట్‌లో సమస్యలను పరిశీలిస్తే..

జిల్లా కేంద్రానికి కలెక్టరేట్ దూరంగా ఉండడంతో ఉద్యోగులు మధ్యాహ్న భోజన సమయంలో ఇంటికి వెళ్లరు. లంచ్‌బాక్స్ తెచ్చుకొని ఇక్కడే భోజనం చేస్తుంటారు. దీంతో ఉద్యోగులు, సిబ్బంది ఉదయం నుంచి సాయంత్రం వరకు ఇక్కడే ఉంటారు. ప్రతి అంతస్తులో సాధారణ ప్రజలు, ఉద్యోగులకు వేర్వేరుగా టాయిలెట్ బ్లాకులు నిర్మించారు. భవనం నిర్మించిన నాటి నుంచి టాయిలెట్లను సక్రమంగా శుభ్రం చేయించక పోవడంతో దుర్గంధం వెదజల్లుతున్నది. గ్రౌండ్ ఫ్లోర్‌లో గల టాయిలెట్లలో కోతులతోపాటు పాములు, అన్ని ఫ్లోర్స్‌లో కోతులు తిష్ట వేస్తున్నాయి. నూతనంగా నిర్మించిన కలెక్టరేట్‌లో ఇలాంటి దుస్థితి ఉండడానికి ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపమే కారణమన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

కార్యాలయాలతోపాటు కారిడార్లు, మెట్లను శానిటేషన్ సిబ్బంది క్లీనింగ్ చేయకపోవడంతో అపరిశుభ్రంగా దర్శనమిస్తున్నాయి. కనీసం బూజు దులిపే దుస్థితి లేదని ఉద్యోగులు మండిపడుతున్నారు. కార్యాలయ నిర్వహణకు శానిటేషన్ వ్యవస్థ లేకపోవడంతో రోజువారి చెల్లింపులతో తొమ్మిది మందిని తాత్కాలిక ప్రాతిపదికన నియమించినట్లు సమాచారం. వాస్తవానికి 30 మందికి పైగా సిబ్బంది అవసరమని అధికారులు చెబుతున్నారు. నిధుల లేమితో కేవలం తొమ్మిది మందితో పని కానిచ్చేస్తున్నామని ఓ అధికారి తెలిపారు. మొదటి, రెండవ అంతస్తుల్లోని టాయిలెట్ల నుండి అవుట్‌లైన్ శానిటరీ పైపుల నుండి నీరు లీకవుతుండటంతో కింది అంతస్తుల్లోని పీఓపీ షీట్లు తడిసి దుర్గంధం వ్యాపిస్తున్నది. %శ్రీ% కార్యాలయాలకు వచ్చే ప్రజలకు కనీసం తాగునీటి సదుపాయాన్ని కూడా కల్పించకపోవడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

కలెక్టరేట్ ప్రాంగణంలోని రెండో అంతస్తులో కోతులు గుంపులు గుంపులుగా సంచరిస్తూ ఉద్యోగులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. మెట్ల ద్వారా పైఅంతస్తులకు వెళ్లే ఉద్యోగులపై కోతుల దాడులు చేసిన ఘటనలు ఉన్నాయి. మూడు నెలలుగా కార్యాలయ లిఫ్టులు పనిచేయకపోవడంతో ఉద్యోగులకు ఇబ్బందులు తప్పడం లేదు. ముఖ్యంగా వివిధ పనుల కోసం కార్యాలయాలకు వచ్చే దివ్యాంగులు మెట్ల మార్గం ద్వారా మొదటి, రెండో అంతస్తుకు చేరుకోవడానికి అవస్థలు పడుతున్నారు. ఉద్యోగులు మోకాళ్ల నొప్పుల కారణంగా పైఅంతస్తుకు వెళ్తేందుకు ఇబ్బందులకు గురవుతున్నారు. కలెక్టరేట్‌లో రోజూ కార్యాలయానికి వచ్చే వందలాది వా హనాలు నిలిపేందుకు కనీసం షెడ్లు ఏర్పాటు చేయలేదు. దీంతో ఎండకు ఎండి, వానకు తడిసి తమ వాహనాలు చె డిపోతున్నాయని ఉద్యోగులు వాపోతున్నారు. కార్ల కోసం ప్రత్యేకంగా షెడ్లు ఏర్పాటు చేయాలని ఉద్యోగులు డిమాం డ్ చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

### సమస్యలు ఉన్న మాట వాస్తవమే..

కలెక్టరేట్ సముదాయంలో పారిశుధ్య నిర్వహణకు సిబ్బంది కొరత ఉంది. వాస్తవానికి 30 మంది సిబ్బందికి తొమ్మిది మంది ఉన్నారు. శానిటేషన్ కాంట్రాక్టు వ్యవస్థ లేకపోవడం వల్ల కొంత ఇబ్బందిగా ఉంది. రెండు మూడు నెలలుగా కార్యాలయంలోని లిఫ్టులు పనిచేయని మాట వాస్తవమే. లిఫ్టులకు యేటా మేయింటెనెన్స్ కోసం రూ.3 లక్షలకు పైగా చెల్లించాలి. నిధుల కొరత కారణంగా చేయించలేకపోతున్నాం. సందర్శకుల కోసం తాగునీరు అందుబాటులో ఉండేలా చూస్తాం.

# హస్తం పార్టీలో వర్గపోరు

**ఎమ్మెల్యేలపై బహిరంగ విమర్శలు గుప్పిస్తున్న సీనియర్ లీడర్లు**

**అంతర్గత కుమ్ములాటలు, అసమ్మతి, తీవ్ర వ్యతిరేకత..**

**స్థానిక ఎన్నికల్లో ఇబ్బందిగా మారనున్న నాయకుల వ్యవహారం**



**మంచిర్యాల :** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు రాజ్యమేలుతున్నది. ఎమ్మెల్యేలపై పార్టీలోని సీరియన్ కాంగ్రెస్ నాయకులు బహిరంగంగానే తిరగబడుతున్నారు. ప్రతి నియోజకవర్గంలోనూ దాదాపు ఇదే పరిస్థితి నెలకొన్నది. మొన్నటికి మొన్న మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్‌పై స్థానిక సీనియర్ నాయకులు బహిరంగంగానే విమర్శలు చేశారు. పార్టీలో సీనియర్ నాయకులను కాదని ఇటీవల వచ్చిన వారికి ప్రాధాన్యత ఇస్తున్నారంటూ మండిపడ్డారు. ఎమ్మెల్యే మారకపోతే తమ దారి తాము చూసుకుంటామంటూ సమావేశం ఏర్పాటు చేసి చెప్పడం సంచలనంగా మారింది. ఇది మరవక ముందే మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావుపై గఢ్‌పూర్ గ్రామానికి చెందిన ఓ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఇదే తరహా విమర్శలు గుప్పించారు. ఇక రాష్ట్ర మంత్రి, చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్‌పై సీనియర్ లీడర్ విమర్శలు చేయడంతోపాటు ఏఐసీసీకి ఫిర్యాదు చేశాడు. ఇక మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలంలో జడ్పీటీసీ అభ్యర్థి విషయమై స్థానికంగా చర్చ నడుస్తున్నది. ఆ మండలానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడిపై సొంత పార్టీ నాయకులే ఆగ్రహంగా ఉన్నారు. ఆయనకు టికెట్ ఇస్తే కచ్చితంగా ఓడగొట్టాలంటూ వారంతా నిర్ణయించినట్లు ప్రచారం జరుగుతున్నది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఏ నియోజకవర్గం చూసుకున్నా కింది స్థాయి కేడర్ నుంచి వ్యతిరేకత వెల్లువెత్తుతుండడం చర్చనీయాంశంగా మారింది.

### ఎమ్మెల్యేలు, నాయకుల మధ్య కరువైన సఖ్యత

ఉమ్మడి జిల్లాలో అధికార కాంగ్రెస్ పార్టీ నుంచి నలుగురు ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఏ ఒక్కరి మధ్య సఖ్యత లేదు. ఒక్కరంటే ఒకరికీ పడని దుస్థితి నెలకొన్నది. ఇక మిగిలిన నియోజకవర్గాల్లో మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన ఎమ్మెల్యే అభ్యర్థులు, స్థానిక నాయకుల నుంచి అంతర్గత పోటీ నడుస్తున్నది. ఓడిపోయిన అభ్యర్థులకు తామే ఆల్టర్‌నేట్ అంటూ, వచ్చే ఎన్నికల్లో ఎమ్మె ల్యే టికెట్ తమకే అంటూ మరికొందరు లీడర్లు తయారయ్యారు. కాగజ్‌నగర్, ఆదిలాబాద్, నిర్మల్, ముథోల్ ఇలా ఏ నియోజకవర్గం చూసుకున్నా వర్గపోరు నడుస్తున్నది. ఆదిలాబాద్‌లో కంది శ్రీనివాస్‌రెడ్డి ఉండగానే మొన్నీమధ్యే ఆయనకు వ్యతిరేకవర్గాన్ని పార్టీలో చేర్చుకున్నారన్న ప్రచారం జరుగుతున్నది. దీంతో అక్కడ కాంగ్రెస్ పార్టీ రెండుగా చీలిపోయినట్లయింది. నిర్మల్ నియోజకవర్గంలో కాంగ్రె స్ పార్టీ నుంచి పోటీ చేసిన సీనియర్ లీడర్ శ్రీహరిరావు ఉండగానే, అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ఆ పార్టీలో చేరారు. దీంతో అక్కడ అధికార పార్టీలో రెండు వర్గాలు తయారయ్యాయి. కాగజ్‌నగర్ నియోజకవర్గంలో గత ఎన్నికల్లో రావి శ్రీనివాస్ కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేశారు. ఎన్నికల అనంతరం ఎమ్మెల్సీ దండే విఠల్ పార్టీలో చేశారు. ముథోల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ నుంచి నారాయణరావు పటేల్ పోటీ చేసి ఓడిపోయాక మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి హస్తం పార్టీలో చేశారు. దీంతో ఆ నియోజకవర్గాల్లో నూ కాంగ్రెస్ పార్టీలో అంతర్గత వర్గపోరు నడుస్తున్నది. మంచిర్యాల జిల్లాలో గెలిచిన ముగ్గురు ఎమ్మెల్యేలకు ఒకరంటే ఒకరికి పడడం లేదు. మంచిర్యాల ఎమ్మెల్యే పీఎస్ఆర్‌కు చెన్నూర్, బెల్లంపల్లి ఎమ్మెల్యేలు గడ్డం వివేక్, వినోద్‌లకు ముందు నుంచి పడడం లేదు. మంత్రి పదవి విషయంలో వచ్చిన గ్యాప్ రోజురోజుకు పెరుగుతూ వస్తున్నది. దేవాపూర్ సిమెంట్ ఫ్యాక్టరీ ఎన్నికల్లో ప్రేమ్‌సాగర్‌రావు తమ్ముడు గెలుపొందడంతో ఎమ్మెల్యేల మధ్య అంతరం తారాస్థాయికి చేరింది. తాజాగా గడ్డం బ్రదర్స్‌కు కూడా పొసగడం లేదని తెలిసింది. దసరా వేడుకల కోసమని బెల్లంపల్లిలోని తిలక్ స్టేడియంకు వచ్చిన మంత్రి వివేక్‌ను ఎమ్మెల్యే వినోద్ అసలు పట్టించుకోలేదు. ఆయన కార్యక్రమంలో పాల్గొని వెళ్లిపోయాక ఎమ్మెల్యే వచ్చి అదే ప్రోగ్రామ్‌లో పాల్గొన్నారు. స్థానికంగా అందుబాటులో ఉన్నప్పటికీ ఇద్దరు అన్నదమ్ములు కలుసుకోకపోవడం ఇద్దరికి చెడిందనే ప్రచారం నడుస్తున్నది.

### స్థానిక ఎన్నికల్లో ఇబ్బందులు తప్పవా?

ఎమ్మెల్యేలు, ఎమ్మెల్యే అభ్యర్థులు మొదలుకొని.. మండలా లు, గ్రామస్థాయి నాయకుల వరకు అధికార పార్టీలో ఒకరంటే ఒకరిపై తీవ్రమైన వ్యతిరేకత ఉంది. ఎమ్మెల్యే లపై సీనియర్ నాయకుల అసమ్మతి.. క్షేత్రస్థాయిలో నాయకుల మధ్య అనైక్యత.. స్థానిక సంస్థల ఎన్నికలు అధికార పార్టీకి ఇబ్బందిగా మారనున్నాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే ఎన్నికల్లో ఓట్లు పడడం కష్టమని సొంత పార్టీ నాయకులే వాపోతున్నారు. ఇన్‌చార్జి మంత్రి ఉన్న క్షేత్రస్థాయిలో పరిస్థితులు ఆయన దగ్గరకు వెళ్లడం లేదు. ఇప్పటికిప్పుడు వీటన్నింటిని సరిచేసే అవకాశాలైతే కనిపించడం లేదు. ఎమ్మెల్యేలు బాధ్యతగా తీసుకొని సమన్వయం చేస్తే తప్ప ఎన్నికల్లో వర్గపోరు ఆగేలా లేదు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో సగానికిపైగా గ్రామాల్లో నాయకుల మధ్య సమన్వయ లోపం కనిపిస్తున్నది. నియోజకవర్గ స్థాయిలో ముఖ్యమైన నాయకుల మధ్య ఉన్న వర్గపోరే క్షేత్రస్థాయి గ్రామాల వరకు ఉంది. ఒక్కొక్కరూ ఒక్కో లీడర్ పేరు చెప్పుకొని తిరుగుతున్నా రు. చివరి నిమిషంలో పార్టీ బలపర్చలేని పక్షంలో ఇండి పెండెంట్‌గా పోటీ చేసైనా సరే సొంత పార్టీ నాయకులనే ఓడగొట్టేందుకు ప్రణాళికలు రచిస్తున్నారు. ఈ పరిస్థితుల న్నింటినీ చక్కదిద్దకపోతే ఇబ్బందులు తప్పవని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై అధిష్ఠానం ఎలా స్పందిస్తుందన్నది చూడాలి.

## ఖమ్మం జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ అక్టోబర్ 5** ఖమ్మం తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదివారం ఖమ్మం జిల్లాలో పలు నియోజకవర్గాల్లో పర్యటించారు. పాలేరు, ఖమ్మం, మధిర, సత్తుపల్లి నియోజకవర్గాల్లో జరిగిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కూసుమంచి మండలం రాజుపేట గ్రామంలో కొర్ర రమేష్ నివాసంలో నూతన గృహప్రవేశ వేడుకకు హాజరై దంపతులకు అభినందనలు తెలిపారు. అనంతరం ఖమ్మం నగరంలోని గుర్రం జగన్మోహన్‌రావు ఫంక్షన్‌హాల్‌లో 60వ డివిజన్ కార్పొరేటర్ బద్దె నిరంజన్ కుమారుని పంచెకట్టు వేడుక, అలాగే ఎస్.ఆర్. కన్వెన్షన్‌లో కాంగ్రెస్ నాయకుడు భీమనాధుల అశోక్‌రెడ్డి కుమార్తె ఓణీల అలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. మధిర మండలం ఆత్కూరు గ్రామంలో కంభంపాటి సురేష్ రిసెప్షన్‌కు హాజరైన మంత్రి నూతన దంపతులకు ఆశీర్వాదాలు అందజేశారు. ఇల్లూరులో ఇటీవల వివాహం చేసుకున్న కోట రామారావు కుమారుడు, కోడలిని ఆశీర్వదించారు. మర్లపాడు గ్రామంలో అనారోగ్యంతో మరణించిన యువకుడు లక్ష్మా రెడ్డి కుటుంబాన్ని మంత్రి పరామర్శించి సానుభూతిని తెలిపారు. వేంసూరు మండలం అడసర్లపాడు గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు అట్లూరి సత్యనారాయణరెడ్డి నిర్వహించిన చండీహోమంలో పాల్గొని పూజలు చేశారు. కుంచపర్తి గ్రామంలో కుక్కపల్లి రామకృష్ణ కుమారుడు, కోడలిని ఆశీర్వదించిన మంత్రి, శంభునిగూడెం గ్రామంలో అర్వపల్లి నరసింహారావు కుమారుని రిసెప్షన్‌లో పాల్గొన్నారు.

## పాల్వంచలో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం..

**జ్ఞాపకాలను నెమరువేసుకున్న పూర్వ విద్యార్థులు..**

**గురువులకు ఘన సన్మానం..**






**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ అక్టోబర్ 5** పాల్వంచ మండలం పాత పాల్వంచలో జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల బ్యాచ్ 1997బి98, పూర్వ విద్యార్థుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం విజయవంతమైంది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఒకరినొకరు ఆనందంగా సంతోషంగా గడిపారు. ఆనాటి ఉపాధ్యాయులను శాలువాలు పూలమాలతో సత్కరించారు. వందమంది పూర్వ విద్యార్థులు 10 మంది ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మోహన్ రెడ్డి, లక్ష్మయ్య, రమా, వెంకటలక్ష్మి, శ్రీను, నాగమణి, గోవిందరాజు మాట్లాడుతూ విద్యార్థులు ఇంత పెద్ద కార్యక్రమం ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## అన్నపూర్ణకు జలకళ.. అన్నదాతకు భరోసా



**ఇల్లంతకుంట(మానకొండూర్):** మెట్టప్రాంతం ఇల్లంతకుంట మండలంలో మిడ్‌మానేరు, అన్నపూర్ణ ప్రాజెక్టుల నిర్మాణంతో అనంతారం ప్రాజెక్టు పరిధిలోని భూములకు సాగునీరు పుష్కలంగా అందుతుంది. మిడ్‌మానేరు, అన్నపూర్ణ, ప్రాజెక్టులు లేని సమయంలో ఇల్లంతకుంట మండలంలో వివిధ గ్రామాల్లో సాగు, తాగునీటి కొరత ఉండేది. భూగర్భ జలాలు అట్టడుగుస్థాయిలో ఉండేవి. ఖరీఫ్, రబీలో వేసిన పంటలు చేతికొస్తాయో.. లేదోనని రైతుల్లో బెంగ ఉండేది. ఈ రెండు ప్రాజెక్టులు లేకముందు మండలంలో బీడు భూములుగా ఉండేవి. ప్రాజెక్టులు అందుబాటులోకి వచ్చిన తర్వాత నీటిలభ్యత స్థాయి పెరిగింది. అన్నపూర్ణ జలాశయం నీటి సామర్థ్యం 3.5 టీఎంసీలు కాగా ప్రస్తుతం 3.37 టీఎంసీల నీటి లభ్యత ఉంది. అనంతారం ప్రాజెక్టు నెల రోజులుగా మత్తడి పారుతుంది. ఈ ప్రాజెక్టు కింద 800 ఎకరాల ఆయకట్టు ఉంది. అన్నపూర్ణ జలాశయం కింద ఇల్లంతకుంట మండలంలో 15వేల ఎకరాల ఆయకట్టు ఉంది. మిడ్‌మానేరు, అన్నపూర్ణ జలాశయం అనంతారం ప్రాజెక్టులు నిండుకుండలా ఉండడంతో దిగువన ఉన్న వ్యవసాయ బోరు బావులలో నీటి నిలువలు సమృద్ధిగా ఉన్నాయి. రబీ సీజన్‌లో ఫిబ్రవరిలో అన్నపూర్ణ జలాశయం ఓవర్‌ఫ్లో గేట్స్ ఎత్తి అనంతారం ప్రాజెక్టు మత్తడి పడేలా చేసినట్టుంటే మండలంలోని బిక్కవాగు పరివాహక ప్రాంత భూముల్లో రెండు పంటలకు ఢోకా లేదని రైతులు అంటున్నారు. బిక్కవాగుపై నిర్మించిన అనంతారం ప్రాజెక్టు మత్తడి పడితే బిక్కవాగు పరివాహక ప్రాంతం అనంతారం, ఇల్లంతకుంట, రహీంఖాన్‌పేట, వంతడ్పుల, నర్సక్కపేట, గాలిపల్లి, జవారిపేట మీదుగా ప్రవహిస్తూ మానేరు వాగులో కలుస్తుంది. అన్నపూర్ణ, అనంతారం ప్రాజెక్టుల్లో నీరు సమృద్ధిగా ఉండడంతో ఖరీఫ్, రబీ రెండు పంటలకు ఢోకా లేదని మండల రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మిడ్‌మానేరు కుడికాలువ ద్వారా నీటిని వదిలితే వల్లంపట్ల, కందికట్కూరు, వంతడ్పుల, నర్సక్కపేట, గాలిపల్లి రైతులకు లబ్ధి చేకూరుతుంది. అన్నపూర్ణ, అనంతారం, మిడ్‌మానేరు ప్రాజెక్టులతో ఇల్లంతకుంట మండలం సస్యశ్యామలంగా మారింది.

# సస్పెన్స్!



-మొదటిపేజీ తరువాయి

రాజీపడే ప్రసక్తేలేదని సీఎం స్పష్టం చేసినట్లు తెలిసింది. ఎట్టి పరిస్థితుల్లోనూ 42% బీసీ రిజర్వేషన్లతోనే స్థానిక ఎన్నికలకు వెళ్తామని, ఆ దిశగా ముందుకెళ్లాలని సీనియర్ న్యాయవాదుల ఎదుట చెప్పినట్లు సమాచారం. ఈ మేరకు సుప్రీంకోర్టులో బలమైన వాదనలు వినిపించాలని సూచించినట్టు తెలిసింది. ఈ సందర్భంగా ఇందిరా సహానీ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా సహా ఇతర కేసులగురించి చర్చించినట్టు సమాచారం.

**ఢిల్లీకి భట్టి విక్రమార్క, పొన్నం, వాకిటి..**

జీవో 9కి వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు సోమవారం విచారణ చేపట్టనున్న నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి ఆదివారం హుటాహుటిన ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. వారి వెంట బీసీ సంక్షేమం, సంబంధిత శాఖల అధికారులు కూడా ఉన్నారు. జీవో 9కి అనుకూలంగా ప్రభుత్వం తరఫున వాదన లు వినిపిస్తున్న ప్రముఖ న్యాయవాది, కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ మను సింఘ్వీతో వారు భేటీ కానున్నారు. కులగణన సర్వే మొదలుకుని జీవో 9 జారీకి దారి తీసిన పరిస్థితులు, ఇతర అంశాలను ఆయన కు వివరించనున్నారు. కాగా, మంత్రుల బృందం ఆదివారం రాత్రి సుప్రీంకోర్టులో తెలంగాణ స్టాండిం గ్ కౌన్సిల్ శ్రవణ్‌కుమార్‌తో సమావేశమై చర్చలు జరిపింది. కాగా, సుప్రీంలో పిటిషన్ దాఖలైన వెంట నే బీసీ సంక్షేమ శాఖ అధికారుల బృందం ఢిల్లీకి చేరుకుంది. బీసీ రిజర్వేషన్లు, అమలు, కొత్త జీవో తదితర అంశాలపై న్యాయవాదులతో చర్చించింది.

**సుప్రీంకోర్టు స్పందనపై నేతల్లో ఉత్కంఠ..**

జీవో 9ని కొట్టివేయాలంటూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు స్పందన ఎలా ఉంటుందోనన్న ఉత్కంఠ అధికార కాంగ్రెస్ నేతల్లో నెలకొంది. ఇప్పటికే జీవో 9ని వ్యతిరేకిస్తూ హైకోర్టులోనూ పిటిషన్ దాఖలు కాగా.. దానిపై ఈ నెల 8న విచారణ జరగనుంది. అయితే ఆ జీవోకు మద్దతుగా ప్రజాప్రతినిధులు, సంఘాలతో హైకోర్టులో అఫిడవిట్లు దాఖలు చేయించేందుకు పెద్ద ఎత్తున కసరత్తు జరుగుతోంది. ఈ ప్రయత్నాలు ఇలా కొనసాగుతుండగానే.. సుప్రీంకోర్టులోనూ జీవో 9కి వ్యతిరేకంగా పిటిషన్ దాఖలైంది. దీంతో ఈ కేసు ఇప్పటికే హైకోర్టులో విచారణలో ఉన్నందున.. అక్కడే తేల్చుకోవాలని సుప్రీంకోర్టు చెబుతుందా? లేక ఏదైనా సూచన చేస్తుందా? అన్న చర్చ జరుగుతోంది. రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదని సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పులకు వ్యతిరేకంగా ఇచ్చిన ఈ జీవో.. చట్ట విరుద్ధమంటూ పిటిషన్‌దారు పేర్కొన్న నేపథ్యంలో సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసే అవకాశం ఉంటుందన్న చర్చ నడుస్తోంది. ఈ క్రమంలోనే సుప్రీంకోర్టులో ప్రభు త్వం తరఫున బలమైన వాదనలు వినిపించడంలో న్యాయవాదులకు సహకారం అందించేందుకు డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, అధికారులు ఢిల్లీకి వెళ్లారని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

**ఎన్నికలపై ముందుకే..!**

జీవో 9పై న్యాయస్థానాల స్పందన ఎలా ఉన్నా.. ఎన్నికలపై ముందుకే వెళ్లాలన్న యోచనలో రాష్ట్రప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. జీవో 9 పట్ల కోర్టులు సానుకూలంగా స్పందిస్తే ఎన్నికలు షెడ్యూల్ ప్రకారం జరిగే అవకాశం ఉంటుంది. ఒకవేళ కోర్టుల స్పందన ప్రతికూలంగా ఉంటే.. అందుకు తగ్గట్టుగా ప్రభుత్వం ప్లాన్-బీ సిద్ధం చేసుకుని ఉన్నట్లు చెబుతున్నారు. జీవో 9 రాజ్యాంగ విరుద్ధమని, రిజర్వేషన్లు 50 శాతానికి మించకుండా స్థానిక ఎన్నికలు నిర్వహించాలని ఒకవేళ సుప్రీంకోర్టు ధర్మాసనం చెప్పినా, లేక ఈ నెల 8న హైకోర్టు ఇలా సూచించినా.. తమ పార్టీ పరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తున్నట్లు ప్రకటించి ఎన్నికలపై ముందుకు వెళ్లాలని కాంగ్రెస్ నాయకత్వం భావిస్తున్నట్లు చెబుతున్నారు. అదే జరిగితే సాంకేతికంగా బీసీ రిజర్వేషన్లు ఖరారు చేయాల్సి ఉంటుంది కాబట్టి.. ఎన్నికల షెడ్యూల్‌ను రీ షెడ్యూల్ చేయాల్సి రావచ్చునని అంటున్నారు.

**'జీవో 9తో ప్రాథమిక హక్కులకు భంగం'**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 9ని సవాల్ చేస్తూ ఈ నెల 4న సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన వంగా గోపాల్‌రెడ్డి.. అందు లో పలు అంశాలను ప్రస్తావించారు. "బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ తెలంగాణ ప్రభుత్వం జీవో 9ని తీసుకొచ్చింది. అయితే ఇప్పటికే ఎస్సీలకు అమల్లో ఉన్న 15%, ఎస్టీలకు 10 శాతంతో కలిపి రిజర్వేషన్లు 67 శాతానికి చేరుతాయి. ఇది ముమ్మాటికీ పంచాయతీరాజ్ చట్టంలోని సెక్షన్ 285కు విరుద్ధం. జీవో 9 ప్రాథమిక హక్కులకు భంగం కలిగిస్తుంది. దీనిని సవాల్ చేస్తూ హైకోర్టులోనూ పిటిషన్ దాఖలైంది. అయితే, మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడానికి హైకోర్టు నిరాకరించింది. ఈ క్రమంలోనే పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈలోపు ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చేస్తే తీవ్ర నష్టం జరిగే ప్రమాదంఉంది. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చే ఇవకాశాలు తక్కువగా ఉన్నందున నేరుగా సుప్రీంకోర్టును ఆశ్రయించాం. అత్యవసర పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని జీవో అమలుపై స్టే ఇవ్వండి" అని గోపాల్‌రెడ్డి పిటిషన్‌లో విజ్ఞప్తి చేశారు.

# ఆర్టీసీ కార్గో.. ప్రైవేటు!

హైదరాబాద్

'పాలిచ్చే బర్రెను వదిలేసి.. తన్నే దున్నపోతును తెచ్చుకున్నట్టు' ఉంది ఆర్టీసీ యాజమాన్యం పరిస్థితి. ఏటా సుమారు రూ.100 కోట్ల పైగా రాబడి తెచ్చిపెట్టే కార్గోను సొంతంగా నిర్వహించుకోవాల్సింది పోయి%%. కేవలం నెలకు రూ.3 కోట్లు చెల్లించే ప్రైవేట్ సంస్థకు అప్పనంగా అప్పగించడం ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నది. దీంతో 10 నుంచి 15 ఏండ్ల పాటు ఆర్టీసీ కార్గో సేవలు ప్రైవేట్ సంస్థ ఆధీనంలోనే ఉంటాయి. ఈ టెండర్లకు సంబంధించి కొన్ని ఎంపిక చేసిన పత్రికల్లో మాత్రమే ఎక్కడో ఓ మూలన టెండర్ ప్రకటన ఇచ్చి.. అత్యంత రహస్యంగా ఆర్టీసీ ఈ ప్రక్రియను ముగించింది. కేసీఆర్ ప్రభుత్వం ప్రారంభించిన ఈ అద్భుతమైన కార్గో సేవల ద్వారా ఏటా ఆర్టీసీకి భారీగా లాభాలు వచ్చాయి. 2020లో ప్రారంభమైన ఆర్టీసీ కార్గో సేవలు తక్కువ కాలంలోనే ప్రజాదరణ పొందాయి. దీంతో ప్రజలకు తక్కువ ధరల్లోనే నమ్మకమైన సరుకు రవాణా కార్యకలాపాలు సాగిస్తూ.. ఆర్టీసీకి లాభాల్లో తనవంతు భాగస్వామ్యాన్ని అందించింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఆర్టీసీకి సుమారు రూ.100 కోట్ల రాబడి వచ్చినట్లు విశ్వసనీయంగా తెలిసింది. అటువంటి సంస్థను నిర్వహించడంపై దృష్టి పెట్టకుండా ప్రభుత్వ పెద్దల సూచన మేరకు ఆర్టీసీ కార్గో సేవలను ప్రైవేట్ ఏజెన్సీకి అప్పగించింది. దీంతో ఇప్పటికే ఆర్టీసీ నుంచి ప్రైవేట్ పరం అయిన సంస్థల్లో కార్గో కూడా చేరింది.

**అడ్డగోలుగా ఆర్టీసీ సాకులు**

డ్రైవర్లు, కండక్టర్ల వేతనాలు, డీజిల్, ఇతర ఖర్చులను సాకుగా చూపి ఏటా రూ.100 కోట్ల వరకూ రాబడి వచ్చే కార్గో సేవలను నెలకు కేవలం రూ.3 కోట్ల చెల్లింపు ఒప్పందంతోనే ఆర్టీసీ సంస్థ ప్రైవేట్‌పరం చేసింది. కార్గో సేవలను నిర్వహించడం భారంగా మారడంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్టు యాజమాన్యం సాకులు చెప్తున్నది. ఆర్టీసీకి చెందిన డ్రైవర్లు, కండక్టర్లు కార్గో సర్వీసులలో విధులు నిర్వహించేందుకు ఏమాత్రం ఆసక్తి కనబర్చడంలేదని అధికారులు పేర్కొంటున్నారు. అయితే, ఇటీవల ఆర్టీసీ సంస్థలో భారీగా ఉద్యోగ విరమణలు జరిగాయి. కానీ, కొత్తగా సిబ్బందిని నియమించుకోవడంలో ప్రభుత్వం, ఆర్టీసీ సంస్థ మీనమేషాలు లెక్కిస్తున్నదని పలువురు ఆరోపిస్తున్నారు. దీనికి తోడు కార్గో సేవలు నిర్వహించే వారిపట్ల డీఎంలు, ఆర్ఎంల వేధింపులు దారుణంగా ఉంటున్నాయని సమాచారం. ఈ క్రమంలో కొత్తగా నియామకాలు చేపట్టి, ఉన్న వ్యవస్థను అద్భుతంగా తీర్చిదిద్దుకోవల్సిన ఆర్టీసీ.. ప్రైవేట్‌కు ఇచ్చేందుకు మొగ్గుచూపడం సిబ్బందిని సైతం తీవ్ర ఆశ్చర్యానికి గురిచేసింది. ఏడాదికి వచ్చే రూ.100 కోట్ల రాబడి ఎక్కడ? ప్రైవేట్ ఏజెన్సీ ఇచ్చే రూ.36 కోట్లు ఎక్కడ? అని ప్రశ్నిస్తున్నారు. ఖర్చు తగ్గించుకోవాల్సిన చోట తగ్గించుకోకుండా.. ఉన్న సంస్థలన్నీ ఇలా ప్రైవేట్ పరం చేయడం ఏంటని కార్మిక సంఘాల నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంస్థతీరుపై మండిపడుతున్నారు.




**కార్గో సేవలను దక్కించుకున్న అవేజీ సంస్థ**

గతంలో కొన్ని చిన్న బస్టాప్‌లలో మాత్రమే సేవలందించేందుకు ప్రైవేట్ ఏజెన్సీలను ఆహ్వానించారు. ప్రస్తుతం ఆర్టీసీకి సంబంధించిన కార్గో సేవలన్నింటిని నిర్వహించుకునేందుకు 'మాస్టర్ ఏజెన్సీ'ని ప్రభుత్వ సూచన మేరకు ఆర్టీసీ ఆహ్వానించింది. ఈ మేరకు గత ఆగస్టులో టెండర్ నోటిఫికేషన్ (నం: %జ2/644(1)/2025-దీ%) విడుదల చేసింది. దరఖాస్తుదారుకు గత 3 ఆర్థిక సంవత్సరాలలో (2022-23, 2023-24, 2024-25) సగటు వార్షిక టర్నోవర్ రూ.200 కోట్ల కంటే ఎకువ ఉండాలి. నికర విలువ 31.03.2025 నాటికి కనీసం రూ.100 కోట్లు వరకు ఉండాలనే నిబంధనతో ఈ టెండర్లు పిలిచారు. దీంతో ఆన్‌లైన్ వేలంలో పలు సంస్థలు పాల్గొనగా 'అవేజీ ప్రైవేట్ లిమిటెడ్' ఈ టెండర్‌ను దక్కించుకున్నట్టు తెలిసింది. ఆర్టీసీ పెట్టిన నిబంధనల ప్రకారం నెలకు రూ.3 కోట్లు ఆర్టీసీకి చెల్లించేందుకు ఈ సంస్థ ఒప్పుకోవడంతో ఆర్టీసీ కార్గో సేవలకు సంబంధించిన కాంట్రాక్టును 10 సంవత్సరాలపాటు నిర్వహించుకునేందుకు అప్పగించారు. ఇరు సంస్థల మధ్య సంతృప్తికరమైన పనితీరు ఉంటే దానిని మరో 5 ఏండ్లపాటు పొడిగించుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. టెండర్ ప్రక్రియ ద్వారా ఎంపికైన అవేజీ ఏజెన్సీ.. టీజీఎస్‌ఆర్టీసీ బస్సుల ద్వారా పార్సిల్, కొరియర్, కార్గో సేవలను కో-బ్రాండింగ్‌తో కలిపి నిర్వహిస్తుంది. నెలకు ఇచ్చే రూ.3 కోట్లలో రూ.2.80 కోట్లు లైసెన్స్ ఫీజు కాగా, రూ.20 లక్షలు అద్దె కింద పరిగణిస్తారు.

**కార్గో ప్రైవేట్‌పరం- ముఖ్యాంశాలు**

మాస్టర్ ఏజెన్సీ కార్గో సేవలను తెలంగాణతోపాటు, టీజీఎస్‌ఆర్టీసీ బస్సులు నడుస్తున్న ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్రలో కూడా సేవలు అందించాలి.

**టీజీఎస్‌ఆర్టీసీ ప్రాంగణాలలోని అన్ని కార్గో పార్సిల్ కౌంటర్లను మాస్టర్ ఏజెన్సీ నిర్వహించాలి.**

తెలంగాణ, అంతర్‌రాష్ట ప్రాంతాలలో అవసరమైన ప్రదేశాలలో కొత్త కౌంటర్లను ఏర్పాటు చేయవచ్చు. మాస్టర్ ఏజెన్సీ కౌంటర్లలో పనిచేసే సిబ్బందికి అయ్యే ఖర్చులను ఏజెన్సీయే భరించాలి.

అన్ని బస్ స్టేషన్లు, ఆర్టీసీ ప్రాంగణాలలో ఉన్న కౌంటర్ల అద్దె ఖర్చులను మాస్టర్ ఏజెన్సీ భరించాలి. లైసెన్స్ ఫీజులో ఇది నెలకు రూ.20 లక్షల వరకు ఉంటుంది.

మందుగుండు సామగ్రి, ఆలహాల్, డ్రగ్స్, పేలుడు పదార్థాలు, జంతువుల చర్మాలు, ఆయుధాలు వంటి 50కి పైగా నిషేధిత వస్తువులను రవాణా చేయకూడదు.

బిడ్డర్ అభ్యర్థన మేరకు లైసెన్స్ ఫీజు పెంపుదలను 10 నుంచి 5 శాతానికి తగ్గించాలని ప్రీ-బిడ్ సమావేశం నిర్ణయించింది.

క్లెయిమ్ చేయని పార్సిళ్ల పారవేత బాధ్యత మాస్టర్ ఏజెన్సీకే అప్పగించాలి.

మాస్టర్ ఏజెన్సీని ప్రారంభించడానికి గడువును 15 రోజుల నుంచి 30 రోజులకు పెంచడానికి అంగీకరించారు.

పీసీసీ ఏజెంట్ల ప్రయోజనాలను కాపాడటానికి వారికి సంబంధించిన సెక్యూరిటీ డిపాజిట్‌ను ఒప్పందం ముగిసే వరకు టీజీఎస్‌ఆర్టీసీ వద్దనే ఉంటుంది.

## నాలుగు పేర్లతో ఏఐసీసీకి జూబ్లీహిల్స్ లిస్ట్

-మొదటిపేజీ తరువాయి

రంజిత్‌రెడ్డి, బొంతు రామ్మోహన్, అంజన్‌కుమార్ యాదవ్, నవీన్ యాదవ్, కంజర్ల విజయలక్ష్మి యాదవ్, సీఎన్‌రెడ్డి, మురళీగౌడ్‌ల పేర్లు వినిపించాయి. వాటి నుంచి మూడు పేర్లతోపాటు మరో కొత్తపేరును జోడించి నలుగురి పేర్లతో జాబితాను ఏఐసీసీకి పంపినట్లు సమాచారం. అయితే, ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాతే అభ్యర్థి ప్రకటన ఉంటుందని గాంధీభవన్ వర్గాలు చెబుతున్నాయి. కాగా, గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవికి ఎంపికైన మాజీ క్రికెటర్ అజారుద్దీన్ మనస్సు మార్చుకుని తనకు జూబ్లీహిల్స్ టికెట్ ఇవ్వాలని పట్టుబడుతున్నట్లు తెలిసింది. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కూడా ఇక్కడ పోటీ చేసేందుకు తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధపడినట్లు ప్రచారం జరిగింది. అయితే, తాను రాజీనామా చేయట్లేదు ఆయన ప్రకటించారు.

**గెలిచి తీరాలన్న పట్టుదలతో..**

బీఆర్ఎస్ సిట్టింగ్ సీటు అయిన జూబ్లీహిల్స్ స్థానంలో కచ్చితంగా గెలిచి తీరాలని అధికార కాంగ్రెస్ వ్యూహాలు రచిస్తోంది. త్వరలో వెలువడే బిహార్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌తోనే జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక షెడ్యూల్ కూడా వస్తుందనే అంచనాల నేపథ్యంలో ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఇప్పటికే మంత్రులు, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లను రంగంలోకి దింపి పెద్ద ఎత్తున ప్రచారం ప్రారంభించింది. ఆదివారం జరిగిన కీలక సమావేశానికి ఏఐసీసీ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ హాజరై 22 మంది పరిశీలకులకు మార్గదర్శనం చేశారు. టికెట్ ఎవరికి వచ్చినా కలిసి పని చేయాలని స్పష్టంచేశారు.పోలింగ్ బూత్ స్థాయి ఇన్‌చార్జిలకు కూడా మీనాక్షి దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్ తదితరులు కూడా పాల్గొన్నారు. పోలింగ్ బూత్‌లవారీగా పార్టీ పరిస్థితిని సమీక్షించారు. సర్వేలు సానుకూలంగా ఉన్నాయని, అభ్యర్థి ఎంపిక తర్వాత ఎక్కడా ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని మీనాక్షి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించి పార్టీని గెలిపించాలని కోరారు.

## బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ నాటకాలు


-మొదటిపేజీ తరువాయి

తీర్మానించింది. మరోవైపు స్థానిక ఎన్నికల్లో మెజారిటీ స్థానాలను కైవసం చేసుకోవడమే లక్ష్యంగా ప్రత్యేక కార్యాచరణ అమలుకు పార్టీ సన్నద్ధమవుతోంది. ఇందులో భాగంగా ఎంపీలు, ఎమ్మెల్యేలకు జిల్లాల బాధ్యతలు అప్పగించాలని నిర్ణయించింది. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు అధ్యక్షతన ఆదివారం రాష్ట్ర పదాధికారుల సమావేశం జరిగింది. కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఈ సమావేశానికి హాజరయ్యారు. మెజారిటీ స్థానాలను కైవసం చేసుకోవడమే లక్ష్యంగా ప్రచార వ్యూహం అమలు చేయాలని.. అందరూ కలిసి పనిచేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా రాంచందర్‌రావు మాట్లాడుతూ.. కలిసికట్టుగా పనిచేసి స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదామన్నారు. 'మనది టీం బీజేపీ. స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు జుబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కూడా సత్తా చాటుదాం. ప్రత్యర్థుల ఎత్తులను తిప్పికొడదాం' అని పార్టీ నేతలకు పిలుపునిచ్చారు. జుబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలిచితీరదామన్నారు. అందరినీ కలుపుకొని వెళదామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ప్రతి వార్డు ఎన్నికనూ కీలకంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. స్థానిక ఎన్నికల్లో మాజీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతోపాటు గతంలో పనిచేసిన జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర పదాధికారులను కూడా భాగస్వాములను చేయాలని చెప్పారు. వారిని కూడా జడ్పీటీసీ ఇన్‌చార్జులుగా, జిల్లా ఇన్‌చార్జులుగా నియమించాలని కిషన్‌రెడ్డి సూచించారు. ఈ నెల 8న మరోసారి విస్తృత సమావేశం నిర్వహించాలని నిర్ణయించినట్లు రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి గౌతంరావు తెలిపారు. సమష్టిగా పనిచేసి స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదామని పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ పిలుపునిచ్చారు. మోదీ సర్కారు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను గ్రామీణ ప్రజలకు వివరించాలని సూచించారు. కాంగ్రెస్ ఇచ్చిన మోసపూరిత హామీలను క్షేత్రస్థాయిలో ఎండగట్టాలన్నారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ అధికారంలోకి రావాలంటే స్థానిక ఎన్నికల్లో పట్టు సాధించాలని బీజేఎల్పీ ఉప నేత పాయల్ శంకర్ అన్నారు.

**ప్రజాప్రతినిధుల మధ్య సమన్వయ లోపం: వెంకటరమణారెడ్డి**

పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీల మధ్య సమన్వయ లోపం ఏర్పడిందని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు కలిసి కూర్చోలేని పరిస్థితి ఎందుకు వచ్చిందని ఆయన సమావేశంలో ప్రశ్నించినట్లు తెలిసింది. క్షేత్రస్థాయిలో పార్టీ పరిస్థితి అధ్వానంగా ఉందని అన్నట్లు సమాచారం. 'సమావేశాలకు రావడం, వెళ్లడం.. ఇదేనా మా పని? క్షేత్రస్థాయిలో పార్టీ కార్యక్రమాలు ఎక్కడ?' అని అని వెంకటరమణారెడ్డి అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది. పార్టీ ఆఫీసులో కార్యక్రమాలు నిర్దేశించినా, క్షేత్రస్థాయిలో వాటి అమలు కనిపించడం లేదని పేర్కొన్నట్లు సమాచారం. తన నియోజకవర్గ పరిధిలోని రంగారెడ్డి, వికారాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షుల తీరు పట్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది. పార్టీలో సమన్వయం ఉండాల్సింది పోయి, కనీస సమాచారం కూడా లేకుండా కార్యక్రమాలు నిర్వహిస్తే ఎలా? అని ఆయన అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం.

## దక్షిణాదిపై బీజేపీ వివక్ష



కామారెడ్డి

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మొదటి నుంచి దక్షిణాది రాష్ట్రాలపై వివక్ష చూపుతోందని, మనం పండించే వడ్ల కన్నా, ఉత్తర భారతంలో పండించే గోధుమలకు ధర ఎక్కువ ఉండడమే ఇందుకు నిదర్శనమని మాజీమంత్రి టి హరీశ్‌రావు అన్నారు. కామారెడ్డి జిల్లా లోని నాగిరెడ్డిపేట, గాంధారి మండలాల్లో ఆదివారం ఆయన పర్యటించారు. నాగిరెడ్డిపేట మండలం బంజర శివారులో మంజీర ప్రవాహంతో మునిగిన పంటలను పరిశీలించారు.

అనంతరం గాంధారి మండల కేంద్రంలో బీఆర్ఎస్‌లో బీజేపీ నేతల చేరిక కార్యక్రమంలో హరీశ్‌రావు పాల్గొని మాట్లాడారు. 2014లో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒకేసారి అధికారంలోకి వచ్చాయని, అప్పుడు వడ్లు క్వింటాల్‌కు మద్దతు ధర రూ.1,400, గోధుమలు క్వింటాల్‌కు మద్దతు ధర రూ.1,400 ఉండేవని, ఇప్పుడు వడ్ల ధర రూ.2,369 ఉంటే, గోధుమల ధర రూ.2,585 కు చేరిందన్నారు. ఉత్తర భారతంలో గోధుమలు పండించడం వల్లే ధర ఎక్కువగా ఇస్తూ, దక్షిణాన ముఖ్యంగా తెలంగాణలో పండించే వడ్లకు తక్కువ ధర ఉండడం కేంద్రం వివక్ష కాదా అని ప్రశ్నించారు.

**వరద బాధితులకు సాయం ఏదీ..**

ఇటీవల కామారెడ్డి జిల్లాలో వరదలు సంభవిస్తే, స్వయంగా వచ్చి చూసిన సీఎం పదిహేను రోజుల్లో రివ్యూ చేస్తానని చెప్పి నెల రోజులు గడిచినా రివ్యూ లేదని, మొహం చాటేశాడన్నారు. కాంగ్రెస్ పాలనపై తెలంగాణ ప్రజలు విసిగిపోయారని, కేసీఆర్ రావాలని ఊరూరా కోరుకుంటున్నారని చెప్పారు.

## సంపన్న దేశాల.. ఆహార విధ్వంసం

ప్రపంచంలోని సంపన్న దేశాల ఆహారపుటలవాట్లు మారితే.. చాలావరకు కాలుష్యం తగ్గిపోతుంది! చెప్పాలంటే 30 శాతం సంపన్నుల వల్ల.. 70 శాతం ఆహార సంబంధ పర్యావరణ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి!! ప్రపంచ ప్రసిద్ధ 'ఈఏటీ %-% లాన్సెట్ కమిషన్' వెల్లడించిన వాస్తవమిది. ఇటీవలి కాలంలో ప్రాసెసింగ్, ప్యాకేజింగ్ ఆహార తయారీలో వాడుతున్న రసాయనాలు, ప్లాస్టిక్స్, పురుగుమందులు.. ఇవన్నీ పెనుముప్పును తెచ్చిపెట్టనున్నాయి అని ఆందోళన వ్యక్తం చేసింది. ఆహార వ్యవస్థలు మారకపోతే భవిష్యత్తులో మానవాళికి ఆరోగ్యకరమైన ఆహారం కలగా మారిపోతుందని హెచ్చరించింది.
ఈఏటీ – లాన్సెట్ కమిషన్‌లో.. 6 ఖండాల్లో ఉన్న అనేక దేశాల్లోని పోషకాహార, వాతావరణ, ఆర్థిక, ఆరోగ్య, సామాజిక శాస్త్రాలకు చెందిన అంతర్జాతీయ నిపుణులు సభ్యులు. 'ఆహార ఉత్పత్తి, వినియోగం ద్వారా ఉత్పన్నమయ్యే ఉద్గారాలు.. శిలాజ ఇంధనాల కంటే ప్రమాదకరమైనవి' %-% వీళ్లంతా ముక్తకంఠంతో చెబుతున్న మాట ఇది. ఇప్పటికిప్పుడు శిలాజ ఇంధనాల వాడకాన్ని పూర్తిగా ఆపేసినా.. ప్రస్తుత ఆహార వ్యవస్థలు ఉష్ణోగ్రతలను 1.5 డిగ్రీల సెల్సియస్‌కు పెంచగలవని వీరు హెచ్చరిస్తున్నారు. ఆహార వ్యవస్థల వల్ల ఏటా 16 %-% 17.7 గిగా టన్నుల కార్బన్ డయాక్సైడ్ వాతావరణంలోకి విడుదల అవుతోంది. ఇవి మొత్తం భౌగోళిక ఉద్గారాల్లో 30 శాతం!

**5 లక్షల కోట్ల డాలర్లు!**

ఇప్పుడున్న ఆహార వ్యవస్థలు ఇలాగే కొనసాగితే.. ఏటా 15 లక్షల కోట్ల డాలర్ల నష్టం వాటిల్లుతుందని.. అనేక దేశాల శాస్త్రవేత్తలు సభ్యులుగా ఉన్న 'ఫుడ్ సిస్టమ్ ఎకనామిక్స్ కమిషన్' అంచనా వేసింది. అదే, ఈ ఆహార వ్యవస్థలకు కొత్త రూపు ఇస్తే ఆరోగ్యకరమైన సమాజం, పర్యావరణ వ్యవస్థల పునరుజ్జీవం వంటి పరిణామాల వల్ల ఏటా 5 లక్షల కోట్ల డాలర్లు ఆర్థిక వ్యవస్థలోకి వస్తాయని చెబుతోంది. ఈ మార్పులో భాగంగా ప్రపంచ వ్యాప్తంగా రెడ్ మీట్ ఉత్పత్తి, ప్రాసెసింగ్, పంపిణీ వంటివి 33 శాతం తగ్గాలని తెలిపింది. పండ్లు, కూరగాయలు, గింజల ఉత్పత్తి 63 శాతానికి పెరగాలని సూచించింది.
ఇందుకోసం కమిషన్ మరో 8 పరిష్కార మార్గాలనూ ప్రపంచ దేశాల ముందు ఉంచింది. ఇవన్నీ అమలు జరిగితేనే.. 2050 నాటికి క్లిష్టమైన వాతావరణ పరిస్థితులు ఉన్నప్పటికీ భూమిపై ఉండే 960 కోట్ల జనాభాకూ ఆరోగ్యకరమైన ఆహారం అందుతుందని తెలిపింది.

**అష్ట పరిష్కారాలు**

ఆరోగ్యకరమైన ఆహారం అందుబాటులో ఉంచడం
సంప్రదాయ వంటకాలు / ఆహారాలను పరిరక్షించడం
సుస్థిర ఉత్పత్తి పద్ధతులు అమలు చేయడం
అడవుల వంటి చెక్కుచెదరని పర్యావరణ వ్యవస్థలను కాపాడటం
ఆహార వృథాను అరికట్టడం
గౌరవప్రదమైన వృత్తి లేదా పని, తద్వారా గౌరవప్రదమైన సంపాదన
అణగారిన వర్గాలపై వివక్ష చూపకుండా ఉండటం
అణగారిన వర్గాల వారికి అన్ని అవకాశాలూ కల్పించడం

**పీహెచ్‌డీ ఆహారం**

ప్రపంచ ప్రజల ఆరోగ్య సమస్యలకు, వాతావరణ సమస్యలకు పరిష్కారంగా 'ప్లానెటరీ హెల్త్ డైట్ (పీహెచ్‌డీ)' ఆహారాన్ని ఈఏటీ %-% లాన్సెట్ కమిషన్ సూచించింది. ఇందులో మొక్కల నుంచి వచ్చే ఆహారం పాళ్లు ఎక్కువగా, జంతువుల నుంచి వచ్చే ఆహారం చాలా తక్కువగా ఉంటుంది. చక్కెరలు, సంతృప్త కొవ్వులు, ఉప్పు చాలా మితంగా ఉంటాయి. పీహెచ్‌డీ ఆహారం వల్ల టైప్ 2 మధుమేహం, హృద్రోగాలు, కేన్సర్ల వంటి తీవ్ర అనారోగ్య సమస్యలు తగ్గుతాయని పరిశోధనలు చెబుతున్నాయి. ఇది ఆరోగ్యానికీ, పర్యావరణానికీ మంచిదని రుజువైంది.

# వాయుసేన ముందు సవాల్..

గగనతల యుద్ధాల్లో అత్యంత ప్రభావం చూపే ఐదో తరం యుద్ధవిమానాల తయారీలో అమెరికా, చైనా.. ఇప్పటికే మిగతా దేశాలకు అందనంత దూరంలో ఉన్నాయి! అమెరికా వద్ద అద్భుతమైన స్టెల్త్ (శత్రుదేశ రాడార్లకు చిక్కని) సామర్థ్యాలున్న ఎఫ్–35లు, ఎఫ్–22లు ఉండగా.. చైనా వద్ద ఇప్పటికే 300కు పైగా జే–20 స్టెల్త్ ఫైటర్ జెట్లు ఉన్నాయి! ఇవి కాక జే–35లను చైనా తయారుచేస్తోంది. రేసులో మరింత ముందుకెళ్లి.. వైట్ ఎలిఫెంట్ (జే36) పేరిట ఆరో తరం యుద్ధ విమానాలనూ అభివృద్ధి చేస్తోంది. తాను తయారు చేసే జే–35లను 2030 నాటికి పాకిస్థాన్‌కు కూడా సరఫరా చేసేందుకు చైనా సిద్ధమైంది. అంటే.. మన దాయాదికి కూడా మరో ఐదేళ్లలో ఐదో తరం యుద్ధ విమానాలు అందుబాటులోకి వస్తాయన్నమాట. మరి ఈ రేసులో భారత్ ఎక్కడుంది? అంటే.. దశాబ్ద కాలం వెనకబడి ఉంది. మన వద్ద ప్రస్తుతం ఉన్నవి నాలుగో తరం యుద్ధవిమానాలే. రాఫెల్ యుద్ధవిమానాలు ఈ కోవలోకే వస్తాయి. ఐదోతరం ఫైటర్ జెట్ మనవద్ద ఒక్కటి కూడా లేదు సరికదా.. వాటిని సమకూర్చుకోవడానికి ఇంకా పదేళ్లు పడుతుందని రక్షణ రంగ నిపుణుల అంచనా! ఒకవైపు చైనా, మరోవైపు పాకిస్థాన్‌ల నుంచి ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో ఐదో తరం యుద్ధ విమానాల విషయంలో భారత్ ముందున్న ప్రత్యామ్నాయాలు మూడు. వాటిలో మొదటిది.. రూ.15 వేల కోట్లతో చేపట్టిన 'అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ (ఏఎంసీఏ–ఆమ్కా)'. ఇవి 2035 నాటికి వాయుసేనకు అందుబాటులోకి వస్తాయని చెబుతున్నారు. కానీ.. దానిపైనా పలు సందేహాలున్నాయి. ఎందుకంటే.. అసలు ఈ విమానాల తయారీకి ఏ ఇంజన్ వాడాలన్నదే ఇంకా తేలలేదు. ఫ్రెంచ్ కంపెనీ శాఫ్రాన్‌తో ఒప్పందానికి చర్చలు జరుగుతున్నాయి. అవి ఫలించి ఇంజన్ తయారీ మొదలుపెట్టినా, అవి అందుబాటులోకి వచ్చేసరికి 2033–2034 అవుతుంది. మరి అప్పటిదాకా చైనా, పాక్ ముప్పును ఎలా ఎదుర్కోవాలి? అనే ప్రశ్నకు సమాధానంగా మిగతా రెండు ప్రత్యామ్నాయాలూ తెరపైకి వస్తున్నాయి. అవి.. అమెరికన్ ఎఫ్–35లు, రష్యన్ సుఖోయ్–57లు.

**రెండింటితో కొన్ని సమస్యలు**

ఐదో తరం యుద్ధవిమానాలైన ఎఫ్–35లను భారత్‌కు విక్రయించడానికి ట్రంప్ సంసిద్ధత వ్యక్తం చేశారు. కానీ.. దాంతో చాలా సమస్యలు ఉంటాయి. ఎఫ్–35ల స్టెల్త్ సామర్థ్యం అద్భుతం. అయితే, వాటిని కొనాలంటే అమెరికా పలు షరతులు విధిస్తుంది. రష్యా నుంచి కొనుగోలు చేసిన ఎస్400 గగనతల రక్షణ వ్యవస్థకు దూరంగా ఈ విమానాలను ఉంచాలని పట్టుపడుతుంది. ఎఫ్–35లను డిటెక్ట్ చేసేవిధంగా ఎస్400ను ట్యూన్ చేసుకుంటామన్న భయమే ఇందుకు కారణం. రెండో సమస్య.. అమెరికా మనకు ఈ విమానాలను విక్రయించినప్పటికీ, సోర్స్ కోడ్ ఇవ్వదు. అలా ఇవ్వకపోతే మన బ్రహ్మోస్, అస్త్ర, రుద్రం వంటి క్షిపణులను ఆ యుద్ధవిమానాలతో ఇంటిగ్రేట్ చేయలేం. ఇదో పెద్ద సమస్య. అన్నిటికన్నా అతిపెద్ద సమస్య.. ఎఫ్–35 యుద్ధవిమానాల్లో కిల్ స్విచ్ ఉంటుంది. అంటే.. మనం చేసే యుద్ధం ఏదైనా అమెరికాకు నచ్చకపోతే.. మన దగ్గర ఉన్న ఎఫ్–35లేవీ పనిచేయకుండా అమెరికా రిమోట్‌గా ఆపేయగలదు. అందుకే.. భారత్ ఆ విమానాల కొనుగోలుకు మొగ్గు చూపట్లేదు. ఇక మిగిలిన ప్రత్యామ్నాయం.. రష్యా వద్ద ఉన్న ఎస్‌యు–57ల కొనుగోలు. కానీ, వీటికి చాలా సమస్యలున్నాయి. నిజానికి ఈ విమానాల తయారీలో తొలుత రష్యాతో భారత్ కూడా పాలుపంచుకుంది. కానీ.. రష్యన్లు ఈ విమానం తయారీలో అనుసరిస్తున్న విధానాలు మనకు నచ్చలేదు. విమానం మొత్తానికీ స్టెల్త్ సామర్థ్యం (ఏ వైపు నుంచీ కూడా శత్రు రేడార్లకు చిక్కకుండా ఉండే సామర్థ్యం) ఉండాలని భారత్ భావిస్తే.. ముందు భాగంలో మాత్రమే ఆ సామర్థ్యం ఉంటే సరిపోతుందని రష్యా భావించింది. దీనికితోడు.. ఎస్‌యు–57 సోర్స్ కోడ్ ఇవ్వడానికి కూడా రష్యా అప్పట్లో అంగీకరించలేదు. దీంతో ఆ ప్రాజెక్టు నుంచి భారత్ బయటకు వచ్చేసింది. దరిమిలా రష్యా ఎస్‌యు–57ల స్టెల్త్ సామర్థ్యం.. ఎఫ్–35, ఎఫ్–22, జె–20, జె–35లతో పోలిస్తే చాలా తక్కువగా ఉంది. ఎస్‌యు–57 రేడార్ క్రాస్ సెక్షన్ (ఆర్‌సీఎస్) వాటితో పోలిస్తే చాలా ఎక్కువ. ఒక యుద్ధ విమానం ఆర్‌సీఎస్ ఎంత తక్కువగా ఉంటే దానికి అంత ఎక్కువ స్టెల్త్ సామర్థ్యం ఉన్నట్టు. ఎఫ్–35ల ఆర్‌సీఎస్ 0.001 నుంచి 0.005 చదరపు మీటర్లు. అంటే.. శత్రు రేడార్లకు ఆ విమానం అంత చిన్నగా.. ఒక పురుగులాగా కనపడుతుందన్నమాట. జే–20ల ఆర్‌సీఎస్ 0.02 నుంచి 0.1 చదరపు మీటర్లు అని అంచనా. అదే ఎస్‌యు–57 ఆర్‌సీఎస్.. 0.1 నుంచి 0.5 చదరపు మీటర్లు. ఎఫ్–35, జే20, జే35.. దేంతో పోల్చినా రేడార్ స్క్రీన్ మీద ఇది చాలా పెద్దగా కనపడుతుంది. అంతేకాదు.. ప్రస్తుతం రష్యా తయారుచేస్తున్న ఎస్‌యు57 విమానాలకు సూపర్ క్రూయిజ్ (ఆఫ్టర్ బర్నర్లు లేకుండా సూపర్ సానిక్ వేగంతో ఎక్కువసేపు ప్రయాణించే) సామర్థ్యం లేదు. సూపర్ క్రూయిజ్ సామర్థ్యం ఉండే కొత్త ఇంజన్ అభివృద్ధికి రష్యా శ్రమిస్తోంది. ఇన్ని సమస్యలున్నప్పటికీ.. భారత్‌కు వీటిని కొనుగోలు చేయడం తప్ప ప్రస్తుతం వేరే గతి లేని పరిస్థితి. ఈ సంగతి తెలుసు కాబట్టే రష్యా మనతో వీటిని కొనిపించేందుకు ప్రయత్నిస్తోంది. 114 రఫెల్ యుద్ధవిమానాలు.. 60 ఎస్‌యు–57లు కొనుగోలు చేయాలన్న భారత్ ఆలోచనలకు భిన్నంగా.. మొత్తం 200 ఎస్‌యు–57 విమానాలను కొనుగోలు చేయాలని సూచిస్తోంది. అలా కొంటే.. ఈ విమానాల సోర్స్ కోడ్ ఇస్తామని.. వాటితో మన క్షిపణులను ఇంటిగ్రేట్ చేసుకోవచ్చని.. భారత్‌లోనే వాటిని తయారు చేసుకోవచ్చని.. కావాలంటే ఇతర దేశాలకు ఎగుమతి కూడా చేసుకోవచ్చని అంటోంది. ఈ ఏడాది డిసెంబరులో రష్యా అధ్యక్షుడు పుతిన్ వచ్చినప్పుడు వీటి కొనుగోలుకు సంబంధించి ఒప్పందం కుదిరే అవకాశం ఉంది. ఒకవేళ ఒప్పందం కుదిరినా అవి మనకు అందుబాటులోకి రావడానికి పదేళ్లు పడుతుందని అంచనా! అయినా గత్యంతరం లేని పరిస్థితి. ఎఫ్–35లు, జే–20, జే–35లంత సమర్థమైనవి కాకపోయినా.. తప్పక వీటిని కొనాల్సిన పరిస్థితిలో భారత్ ఉందని చెప్పొచ్చు!!

**అప్పటిలోగా ఏంచేయాలి?**

ఇప్పటికే చైనా వద్ద 300కు పైగా జే–20లు ఉన్నాయి. 2035 నాటికి 1500 జే–20ల తయారీని ఆ దేశం లక్ష్యంగా పెట్టుకుంది. వాటిలో కొన్నింటిని పాకిస్థాన్‌కి ఇస్తే.. రెండు దేశాలూ భారత్‌కు పక్కలో బల్లెల్లాగా మారుతాయి. మనకు ఐదో తరం యుద్ధవిమానాలు అందుబాటులోకి రావడానికి పదేళ్లు పడుతుంది కాబట్టి.. అప్పటిదాకా ఆ లోటును పూడ్చుకోవడం కత్తిమీద సాములా ఉంటుంది. మనవద్ద ఉన్న, కొత్తగా కొనబోతున్న రఫెల్ యుద్ధవిమానాలకు ఫ్రంటల్ స్టెల్త్ ఉంటుంది కాబట్టి వాటిని సమర్థంగా వాడుకోవాలి. అలాగే.. మన మీదకి దూసుకువచ్చే స్టెల్త్ విమానాలను గుర్తించేలా మన రేడార్ వ్యవస్థలను, గగనతల రక్షణ వ్యవస్థలను బలోపేతం చేసుకోవాలి.

**ఐదోతరం యుద్ధ విమానం అంటే?**

రిచర్డ్ పి.హాలియన్ అనే ఎయిర్ హిస్టారియన్ 1990లో.. యుద్ధవిమానాలను ఆరు తరాలుగా వర్గీకరించారు. వేగం, టెక్నాలజీ వంటివాటి ఆధారంగా ఆయన ఆ వర్గీకరణ చేశారు. అప్పటికి స్టెల్త్ సామర్థ్యం ఇంకా ఏ దేశానికీ అందుబాటులోకి రాలేదు కాబట్టి ఆయన వర్గీరణలో ఆ అంశం కనిపించదు. 2000 సంవత్సరం తర్వాత అమెరికా వాయుసేన, వైమానిక రంగ నిపుణులు రిచర్డ్ వర్గీకరణను నాలుగు జనరేషన్లకు కుదించి.. స్టెల్త్ సహా ఐదు సామర్థ్యాలు ఉన్న విమానాలను ఐదోతరంగా పేర్కొన్నారు. స్టెల్త్ సామర్థ్యం అంటే శత్రు రేడార్లకు దొరక్కుండా ఉండడం. మిగతా నాలుగూ.. సూపర్ క్రూయిజ్ సామర్థ్యం, అడ్వాన్స్‌డ్ సెన్సర్ ఫ్యూజన్, హైలీ ఇంటిగ్రేటెడ్ ఏవియానిక్స్, నెట్‌వర్క్ సెంట్రిక్ వార్‌ఫేర్ కేపబిలిటీ(ఫైటర్‌జెట్లు, డ్రోన్లు, రేడార్లు, ఉపగ్రహాలు, గ్రౌండ్ స్టేషన్లు ఒక డిజిటల్ నెట్‌వర్క్‌లాగా ఏర్పడతాయి. దీనివల్ల పైలట్‌కు.. తనకు కనిపించని కోణాల్లో ఉన్న శత్రువుల గురించి కూడా సమాచారం వస్తుంది. శత్రు లక్ష్యాలను ఛేదించడం సులువవుతుంది).. ఈ ఐదూ ఉండే వాటిని ఐదో తరం యుద్ధ విమానాలుగా పేర్కొంటారు.

# దగ్గు మందు తయారీపై బీ కేర్‌ఫుల్

న్యూఢిల్లీ, భోపాల్, నాగపూర్

దగ్గు మందు తయారీపై కట్టుదిట్టమైన పర్యవేక్షణ ఉండాలని కేంద్ర ఆరోగ్య శాఖ అన్ని రాష్ట్రాలను ఆదేశించింది. ఆ శాఖ ఆదివారం అత్యవసరంగా అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ఆరోగ్య శాఖల కార్యదర్శులు, డ్రగ్ కంట్రోల్ అధికారులతో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించింది. మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో కోల్డ్రిఫ్ దగ్గు మందును వాడటం వల్ల కనీసం 14 మంది చిన్నారులు మరణించిన నేపథ్యంలో ఈ సమావేశం జరిగింది. భవిష్యత్తులో ఇటువంటి విషాదకర సంఘటనలు పునరావృతం కాకుండా చూడటం కోసం మందులను సహేతుకంగా సూచించేలా, నిఘా వ్యవస్థలను విస్తరించేలా చర్యలు తీసుకోవాలని కేంద్రం చెప్పింది. రివైజ్డ్ షెడ్యూల్ ఎమ్‌ను కట్టుదిట్టంగా పాటించాలని ఔషధాల తయారీ కంపెనీలన్నిటికీ చెప్పింది. దీనిని పాటించని కంపెనీల లైసెన్సులు రద్దవుతాయని హెచ్చరించింది. వైద్యులు దగ్గు మందులను సూచించేటపుడు హేతుబద్ధంగా వ్యవహరించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్రాలకు కేంద్రం తెలిపింది. ముఖ్యంగా చిన్నారులకు మందులను సూచించేటపుడు జాగ్రత్తగా వ్యవహరించాలని చెప్పింది. బాల్యంలో వచ్చే దగ్గు చాలా వరకు దానంతట అదే తగ్గుతుందని, ఔషధపరమైన చికిత్స అవసరం ఉండదని గుర్తు చేసింది. నిఘాను పెంచాలని, ఆరోగ్య కేంద్రాల్లో ఏమైనా ప్రతికూల పరిస్థితులు, సంఘటనలు జరిగితే, వెంటనే సకాలంలో తెలియజేయాలని చెప్పింది. ఇంటిగ్రేటెడ్ హెల్త్ ఇన్ఫర్మేషన్ ప్లాట్‌ఫామ్ కిందనున్న కమ్యూనిటీ రిపోర్టింగ్ టూల్ గురించి అవగాహనను పెంచాలని తెలిపింది. రాష్ట్రాల మధ్య సమన్వయాన్ని పెంచుకోవాలని కూడా సూచించింది. ఈ సమావేశం కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి పుణ్య సలిల శ్రీవాస్తవ అధ్యక్షతన జరిగింది.

**స్రేసన్ ఫార్మాస్యూటికల్స్‌పై చర్యలకు సిఫారసు**

ఎపిడమాలజిస్టులు, మైక్రో బయాలజిస్టులు, ఎంటమాలజిస్టులు, డ్రగ్ ఇన్‌స్పెక్టర్లతో కూడిన కేంద్ర నిపుణుల బృందం మధ్య ప్రదేశ్‌లోని ఛింద్వారా, నాగపూర్‌లలో పర్యటించింది. బాలల మరణాలపై రాష్ట్ర అధికారులతో సమన్వయం చేసుకుని, విశ్లేషణ జరిపింది. క్లినికల్, ఎన్విరాన్‌మెంటల్, ఎంటమాలాజికల్, డ్రగ్ శాంపిల్స్‌ను సేకరించి, పుణేలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ, నాగపూర్‌లోని ఎన్ఈఈఆర్ఐ, ముంబైలోని సెంట్రల్ డ్రగ్ లేబరేటరీలకు పంపించింది.
సాధారణ అంటు వ్యాధుల అవకాశాలను ప్రాథమిక పరీక్షల ఫలితాలు తోసిపుచ్చాయి. ఒక కేసులో మాత్రమే లెప్టోస్పిరోసిస్ పాజిటివ్ కనిపించింది. చిన్నారులు వాడిన 19 మెడిసిన్ శాంపిల్స్‌ను ప్రైవేట్ ప్రాక్టీషనర్స్, సమీపంలోని రిటెయిల్ స్టోర్స్ నుంచి సేకరించారు. 10 శాంపిల్స్ కెమికల్ విశ్లేషణలో 9 నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నట్లు వెల్లడైంది. కోల్డ్రిఫ్ దగ్గు మందులో డీఈజీ అనుమతించదగిన పరిమితి కన్నా అధికంగా ఉన్నట్లు వెల్లడైంది. దీంతో కోల్డ్రిఫ్‌ను తయారు చేస్తున్న స్రేసన్ ఫార్మాస్యూటికల్స్ కంపెనీపై తమిళనాడు రెగ్యులేటరీ అథారిటీ ఎఫ్‌డీఏ చర్యలు తీసుకుంది. దీని లైసెన్సును రద్దు చేయాలని సీడీఎస్‌సీఓ సిఫారసు చేసింది. ఈ కంపెనీపై క్రిమినల్ చర్యలను కూడా ప్రారంభించారు.




**కోల్డ్రిఫ్ ఇచ్చిన డాక్టర్ అరెస్ట్**

మధ్యప్రదేశ్‌లోని ఛింద్వారా జిల్లాలో ఉన్న పరాసియా ప్రజారోగ్య కేంద్రం పీడియాట్రిషియన్ డాక్టర్ ప్రవీణ్ సోనీని పోలీసులు శనివారం రాత్రి అరెస్ట్ చేశారు. కోల్డ్రిఫ్ దగ్గు మందు తీసుకుని 11 మంది చిన్నారులు మరణించగా, వీరిలో అత్యధికులకు దానిని సిఫారసు చేసినది సోనీనే. పరాసియా ప్రజారోగ్య కేంద్రం బ్లాక్ వైద్యాధికారి అంకిత్ సహ్లామ్ ఫిర్యాదు మేరకు పోలీసులు ఈ కేసును నమోదు చేశారు. సోనీతోపాటు కోల్డ్రిఫ్ సిరప్‌ను తయారుచేసిన స్రేసన్ ఫార్మాస్యూటికల్స్ ఆపరేటర్లపై ఆరోపణలు నమోదయ్యాయి. ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ ఆదేశాల మేరకు డాక్టర్ ప్రవీణ్ సోనీని తక్షణమే సస్పెండ్ చేశారు. చిన్నారులకు చికిత్స చేయడంలో నిర్లక్ష్యం వహించినందుకు ఈ చర్య తీసుకున్నారు. కోల్డ్రిఫ్ వాడటం వల్ల మరణించిన 11 మంది చిన్నారుల కుటుంబాలకు రూ.4 లక్షలు చొప్పున ఆర్థిక సాయం అందజేస్తామని మధ్య ప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ ప్రకటించారు.

**మూత్ర పిండాల సమస్యలకు ప్రధాన కారణం వెల్లడి కాలేదు**

కోల్డ్రిఫ్ దగ్గు మందు వాడిన చిన్నారులకు మూత్రపిండాల సమస్యలు రావడానికి ప్రధాన కారణం ఏమిటో ఇంకా గుర్తించలేదని నాగపూర్‌లోని కలర్స్ హాస్పిటల్ డైరెక్టర్ రితేష్ అగర్వాల్ చెప్పారు. తమ దవాఖానలో చేర్పించిన చిన్నారి మూత్రపిండాలు వాచిపోవడం, అత్యధిక క్రియాటినైన్ లెవెల్స్ సహా తీవ్రమైన సమస్యలు ఉత్పన్నమయ్యాయని తెలిపారు. చిన్నారికి జ్వరం వచ్చిందని, 24 గంటలపాటు మూత్ర విసర్జన చేయలేకపోయినట్లు ఆయన తెలిపారు. కోల్డ్రిఫ్ బాధితులకు ఛింద్వారా, నాగ్‌పూర్ దవాఖానల్లో చికిత్స చేయిస్తున్నారు. వీరికి డయాలసిస్ కూడా చేస్తున్నారు. డయాలసిస్ తర్వాత చిన్నారి కోలుకున్నట్లు రితేష్ చెప్పారు. చిన్నారి పరిస్థితి విషమం కావడానికి కారణం ఏదైనా వ్యాధి? ఔషధాలు లేదా ఏదైనా ఇతర రసాయనమా? అనే విషయం ఇంకా వెల్లడి కాలేదన్నారు. బాధిత చిన్నారి పురుగు మందులను అత్యధికంగా ఉపయోగించే వ్యవసాయ ప్రాంతం నుంచి వచ్చినట్లు తెలిపారు.

**మరో ఇద్దరు చిన్నారుల మృతి**

మధ్య ప్రదేశ్‌లోని బేటుల్ జిల్లా, ఆమ్లా బ్లాక్‌లో ఇద్దరు చిన్నారులు కోల్డ్రిఫ్ సిరప్ వాడిన తర్వాత మరణించారు. ఆమ్లా బ్లాక్ వైద్యాధికారి డాక్టర్ అశోక్ నర్వారే మాట్లాడుతూ, కమలేశ్వర్ గ్రామానికి చెందిన కబీర్ (4), జమున్ బిచువా గ్రామ చిన్నారి గర్మిత్(2.6) మరణించినట్లు తెలిపారు. జ్వరంతో బాధపడుతున్న ఈ చిన్నారులకు పొరుగున ఉన్న ఛింద్వారా జిల్లా, పరాసియాలో చికిత్స చేయించారన్నారు. వీరు కోల్డ్రిఫ్ సిరప్ వాడినందువల్లే మరణం సంభవించిందా? అనే అంశం నిర్ధారణ కాలేదన్నారు.

**ఇప్పటికీ జరగని శవ పరీక్షలు.. సెలవుల్లో అధికారులు**

కోల్డ్రిఫ్ వాడి, ప్రాణాలు కోల్పోయిన 11 మంది చిన్నారుల మృతదేహాలకు పోస్ట్‌మార్టం జరగలేదు. ఇందులో అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తున్నదని ఎన్డీటీవీ తన పరిశీలనలో వెల్లడించింది. ఈ సిరప్ కలుషితమైనట్లు తమిళనాడు ప్రభుత్వం 24 గంటల్లో గుర్తించి, తక్షణమే దాని అమ్మకాలపై నిషేధం విధించింది. ఈ నేపథ్యంలో మధ్య ప్రదేశ్‌లో మరణించిన చిన్నారుల తల్లిదండ్రులు "తమిళనాడు ప్రభుత్వం తక్షణమే స్పందించగలిగినపుడు, మధ్య ప్రదేశ్ ప్రభుత్వం 11 మంది చిన్నారులు మరణించే వరకు ఎందుకు వేచి చూసింది?" అని నిలదీస్తున్నారు.
మరణించిన 11 మంది చిన్నారులకు పోస్ట్‌మార్టం ఎందుకు జరగలేదని పరాసియా ఎస్‌డీఎం శుభం యాదవ్‌ను అడిగినపుడు, ఆయన మాట్లాడుతూ, తల్లిదండ్రులు ఇందుకు తిరస్కరించారని చెప్పారు. కానీ తల్లిదండ్రులు దీనిని ఖండించారు. పోస్ట్‌మార్టం నిర్వహించాలని ప్రభుత్వ అధికారులు కాని, దవాఖాన సిబ్బంది కాని తమకు చెప్పలేదన్నారు. అధికారులెవరూ తమతో మాట్లాడలేదని చెప్పారు. మరొకరు మాట్లాడుతూ, తన కుమారుని మృతదేహానికి పోస్ట్‌మార్టం పరీక్షలు నిర్వహించడంపై తనకు అభ్యంతరం లేదన్నారు. పోస్ట్‌మార్టం పరీక్షలు నిర్వహించకపోతే, ఫోరెన్సిక్ రుజువులు ఉండవు. జవాబుదారీతనం, బాధిత తల్లిదండ్రులకు ఉపశమనం ఉండవు.

# బిజినెస్

## ఈ దీపావళికి బంగారం కొనడం మరింత కష్టం!



దీపావళి సమీపిస్తున్న కొద్దీ, బంగారం, వెండి ధరలు చారిత్రాత్మక గరిష్టాలకు చేరుకుంటున్నాయి. ప్రపంచ ఆర్థిక అనిశ్చితి, పండుగ డిమాండ్, సెంట్రల్ బ్యాంక్ విధానాల వల్ల పసిడి ధరలు మరింత పెరుగుతాయని విశ్లేషకులు భావిస్తున్నారు. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో బంగారం ధరలు ఇప్పటికే 10 గ్రాములకు రూ .1,18,000 దాటగా, వెండి కిలోకు రూ .1,44,000 దాటింది. దీపావళి రోజు అంటే అక్టోబర్ 21 నాటికి బంగారం రూ .1.22 లక్షలు, వెండి రూ .1.50 లక్షలకు చేరుకుంటాయని నిపుణులు అంచనా వేస్తున్నారు.

**ఆజ్యం పోస్తున్న ప్రపంచ పోకడలు**

అంతర్జాతీయంగా, బంగారం ఔన్స్ కు 3950%-% 4000 డాలర్లకు చేరుకుంటుందని, అలాగే వెండి ఔన్స్ కు 49%-% 50 డాలర్లకు పెరుగుతుందని అంచనా. ఈ ధరల వేగానికి విశ్లేషకులు చెబుతున్న కారణాలు.. యూఎస్ ఫెడరల్ రిజర్వ్ డోవిష్ (తక్కువ వడ్డీ రేట్లు, వృద్ధికి ప్రాధాన్యం) వైఖరి, బలహీనపడుతున్న అమెరికన్ డాలర్, బలమైన ఈటీఎఫ్ ఇన్‌ఫ్లోలు, భారతదేశ పండుగ, వివాహ సీజన్ల నుండి బలమైన డిమాండ్.

**వెండికి పారిశ్రామిక డిమాండ్**

సౌరశక్తి, ఎలక్ట్రిక్ వాహనాలు, గ్రీన్ టెక్నాలజీస్ వంటి రంగాల నుండి పెరుగుతున్న పారిశ్రామిక డిమాండ్ కూడా వెండి ర్యాలీకి మద్దతు ఇస్తోంది. సరఫరా పరిమితులు, రూపాయి విలువ తరుగుదల మరింత ఊపందుకుంటోంది.

## విండోస్ 10 వాడుతున్నారా?

## అయితే కొన్ని రోజులే గడువు

విండోస్ 10 వాడుతున్న వారికి త్వరలోనే మైక్రోసాఫ్ట్ సాఫ్ట్‌వేర్ సపోర్ట్ ఆగిపోనుంది. 2025, అక్టోబర్ 14వ తేదీ నుంచి ఎలాంటి సెక్యూరిటీ అప్‌డేట్స్ విడుదల చేయమని స్పష్టం చేసింది. విండోస్ 10కు సపోర్ట్ ఆపేస్తామని దాదాపు రెండేళ్ల క్రితమే మైక్రోసాఫ్ట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆ గడువు కొన్ని రోజుల్లోనే ముగియనుంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం విండోస్ 10 వాడుతున్న వారు ఏం చేయాలో మైక్రోసాఫ్ట్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ యూసఫ్ మెహ్దీ తెలిపారు. తన బ్లాగ్ పోస్టులో ఈ విషయంపై క్లారిటీ ఇచ్చారు. విండోస్ 10కు మైక్రోసాఫ్ట్ సపోర్ట్ నిలిపివేసినా ఎప్పటి మాదిరిగానే ఓఎస్ పని చేస్తుందని కంపెనీ తెలిపింది. అయితే, సెక్యూరిటీ అప్డేట్ మాత్రం రావని తెలిపింది. దీంతో భద్రతాపరమైన రిస్కులు, మాల్ వేర్, కంపాటబిలిటీ వంటి సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. ముఖ్యంగా ఆన్ లైన్‌లో బ్రౌజింగ్ చేసే వారికి హై రిస్క్ ఉంటుంది. సెక్యూరిటీ ఇంటెలిజెన్స్ అప్డేట్స్ మాత్రం 2028 అక్టోబర్ వరకు కొనసాగుతాయని మైక్రోసాఫ్ట్ తెలిపింది. ఇది ప్రాథమిక స్థాయిలో భద్రతను మాత్రమే అందిస్తామని కంపెనీ తెలిపింది. అలాగే ఆపరేటింగ్ సిస్టమ్ సెక్యూరిటీ అప్డేట్స్ తో పోలిస్తే యాంటీ వైరస్‌లు ఇచ్చే భద్రత అంతంత మాత్రంగానే ఉంటుందని పేర్కొంది. ఒక వేళ పూర్తి స్థాయిలో భద్రత కావాలనుకునే వారు ఎక్స్‌టెండెడ్ సెక్యూరిటీ అప్డేట్స్ ప్రోగ్రామ్‌ను ఎంపిక చేసుకోవచ్చని మైక్రోసాఫ్ట్ తెలిపింది. దీనికి కొంత చెల్లించాల్సి ఉంటుంది. 2025, అక్టోబర్ 15వ తేదీ నుంచి డివైజ్ సెట్టింగ్స్‌లో సబ్‌స్క్రిప్షన్ ఆప్షన్ అందుబాటులోకి ఉంటుందని పేర్కొంది. మైక్రోసాఫ్ట్ విండోస్ 10ని లక్షలాది మంది వాడుతున్నారు. వారంతా విండోస్ 11కు అప్‌గ్రేడ్ అయ్యేలా చూడాలని మైక్రోసాఫ్ట్ భావిస్తోంది. అందుకే విండోస్ 11కు అప్‌గ్రేడ్ అవ్వకపోతే సెక్యూరిటీ అప్‌డేట్స్ ఆగిపోతాయి. ఏదైనా కారణంతో విండోస్ 10 కొనసాగించాల్సి వస్తే డబ్బులుపెట్టి ఎక్స్‌టెండెడ్ సెక్యూరిటీ అప్డేట్ ప్రోగ్రామ్ కింద ప్రత్యేక సబ్‌స్క్రిప్షన్ తీసుకోవాల్సి ఉంటుంది. ఇందులో కేవలం సెక్యూరిటీ అప్డేట్స్ మాత్రమే వస్తాయి. కొత్త ఫీచర్లు, డిజైన్ మార్పిడి రిక్వెస్టులు, నాన్ సెక్యూరిటీ రిక్వెస్టులు ఉండవు. విండోస్ 10 వినియోగిస్తున్న వారు 11కు మారిపోవడం మంచిదని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు.

# వాట్సాప్ యూజర్లకు గుడ్‌న్యూస్..

# త్వరలో అందుబాటులోకి డయలర్ హబ్ ఫీచర్..!

ఇన్‌స్టంట్ మెసేజింగ్ ప్లాట్‌ఫారమ్ వాట్సాప్ గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది మెటా కంపెనీ యాప్‌ను ఉపయోగిస్తున్నారు. వాట్సాప్‌కు 3.5 బిలియన్లకుపైగా యూజర్లు ఉన్నారు. మేసేజింగ్, ఫొటోలు, వీడియోలు, వాయిస్ కాల్స్, వీడియో కాల్స్, మనీ ట్రాన్స్‌ఫర్ ఫీచర్స్ ఉన్నాయి. అదే సమయంలో ఎప్పటికప్పుడు కొత్త కొత్త ఫీచర్స్‌ను తీసుకువస్తూ యూజర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నది. తాజాగా మరో ఫీచర్‌ను తీసుకురాబోతున్నది. ఈ డయలర్ హబ్ ఫీచర్ సాయంతో కాంటాక్ట్ నంబర్ సేవ్ చేసుకునే వీలు కల్పిస్తున్నది. అలాగే ప్రత్యేకంగా చాట్ విండోను సైతం ఓపెన్ చేయాల్సి అవసరం ఉండదు. చాలామంది తమ పనులపై ఎవరికైనా వాట్సాప్ కాల్ చేయాలనుకున్నప్పుడు ప్రస్తుతం నంబర్ సేవ్ చేసుకొని మాట్లాడుతుంటారు. కొత్త వ్యక్తులకు ఎక్కువ ఫోన్లు చేయాల్సిన వచ్చిన సమయంలో ప్రతిసారీ కాంటాక్ట్ నంబర్‌ను సేవ్ చేయాల్సిన ఇబ్బంది ఉంది. అదే సమయంలో మొబైల్ కాంటాక్ట్ లిస్ట్ భారీగా పెరుగుతుంది. వాట్సాప్ తీసుకువస్తున్న కొత్త అప్‌డేట్‌తో మీరు ఇకపై ఎవరికైనా కాల్ చేయడానికి




చాట్‌ను ఓపెన్ చేయాల్సిన అవసరం గానీ.. నంబర్‌ను సేవ్ చేయాల్సిన పని ఉండదు. ఆండ్రాయిడ్, ఐవోఎస్ యూజర్ల కోసం కొత్త కాల్ హబ్ అన్ని కాలింగ్ ఫీచర్స్‌ను ఒకే చోటుకు తీసుకువస్తున్నది వాట్సాప్. యూజర్లు ఇకపై వేర్వేరు స్క్రీన్‌లకు నావిగేట్ చేయకుండా కాల్స్‌ను చేయొచ్చు. కాల్ షెడ్యూల్ పెట్టొచ్చు. డయలర్‌ను ఉపయోగించవచ్చు. కొత్త కాల్స్ ట్యాబ్ ఇప్పుడు ఏకీకృత ఇంటర్‌ఫేస్‌ను కలిగి ఉంది. ఇక్కడి నుంచే యూజర్లు నేరుగా కాల్ చేసుకోవచ్చు. కాల్స్‌ను కాల్‌లను షెడ్యూల్ చేయడంతో పాటు డయలర్ నుంచి నంబర్‌కి డయల్ చేయొచ్చు. ఈ మార్పు కాలింగ్‌ను వేగంగా, సులభతరంగా ఉండనున్నది. యూజర్లు మొదట కాల్స్ బటన్‌పై క్లిక్ చేయాల్సి. ఆ తర్వాత కుడివైపున పైన పస్ల్ గుర్తు కనిపిస్తుంది. ఇందులో న్యూ కాల్ లింక్, కాల్ ఏ నంబర్, న్యూ కాంటాక్ట్, షెడ్యూల్ కాల్స్ ఆప్షన్ కనిపిస్తాయి. ఇందులో ఇందులో కాల్ ఏ నంబర్‌పై క్లిక్ చేస్తే డయలర్ ఓపెన్ అవుతుంది. ఏ నంబర్‌కు అయితే ఫోన్ చేయాలనుకున్నారో ఆ నంబర్ నెంబర్‌ను ఎంటర్ చేసి కాల్ చేయవచ్చు. కాల్‌ను సైతం షెడ్యూల్ చేసుకునే వీలుంటుంది. కొత్త షెడ్యూలింగ్ ఫీచర్ ముందుగానే కాల్‌లను ప్లాన్ చేసుకోవడానికి, చాట్ ద్వారా వివరాలను పంచుకోవడానికి అనుమతి ఉంటుంది. ఇక బిజినెస్ అకౌంట్స్ ఇప్పుడు వెరిఫికేషన్ బ్యాడ్జ్ అందుకుంటాయి. ఖాతా నిజమైనదా? కదా? అని యూజర్లు సులభంగా గుర్తించేందుకు వీలుంటుంది. ఈ ఫీచర్ మోసాల బారినపడకుండా కాపాడుతుంది. కొత్త కాల్ హబ్ ఫీచర్ కాలింగ్‌ను సులభతరం చేస్తుంది.

# చిన్న బిజినెస్.. పెద్ద మ్యాజిక్!



నేటి రోజుల్లో చిన్న చిన్న వ్యాపార యజమానులందరూ సులభంగా, వేగంగా, సురక్షితంగా పని చేయాలనుకుంటే, ఒక్కసారి ఈ స్మార్ట్ టూల్స్ ప్రయత్నించాల్సిందే!

**పేపర్ ప్లస్ డిజిటల్ మ్యాజిక్**

ఒకప్పుడు నోట్స్ రాస్తే కేవలం కాగితాలకే పరిమితం అయ్యేది. ఒక్క కాగితం మిస్ అయినా, రాసిన మాట, గీసిన డ్రాయింగ్ అంతా మాయం అవుతుంది. ఇప్పుడు 'హుయిన్ డిజిటల్ నోట్‌బుక్'తో ఆ భయం పూర్తిగా తొలగింది. ఇది కేవలం ఒక నోట్‌బుక్ కాదు, పేపర్ ప్లస్ డిజిటల్ టాబ్లెట్. ఇందులో రాసిన ప్రతి అక్షరం, గీసిన ప్రతి లైన్ వెంటనే మీ డివైస్‌లో స్టోర్ అవుతుంది. ఆడియో రికార్డ్ ఫీచర్‌తో, మీ వాయిస్ కూడా నోట్స్‌తో కలిసి రికార్డ్ అవుతుంది. ఒక్క క్లిక్‌తో షేర్ చేసుకోవచ్చు కూడా. పేజీలను మిళితం చేయడం, విడగొట్టడం చాలా సులభం. ముఖ్యమైన విషయాలను హైలైట్ చేయడానికి సులభమైన టూల్స్ కూడా ఉన్నాయి. ధర రూ. 7,105 ల ప్యాక్‌లో ఒక హుయిన్ నోట్, ఏ ఐ నోట్ ప్యాడ్, యూఎస్బీ కేబుల్, మాగ్నెటిక్ పెన్ స్లీవ్, రీఫిల్స్, ప్లాస్టిక్ పెన్ నిబ్స్, మార్గదర్శక పుస్తకంతో వస్తుంది.

**ఒక్క కార్డు చాలు!**

ఒకప్పుడు పాత పేపర్ విజిటింగ్ కార్డ్ అంటే స్టేటస్ సింబల్. 'ఇదిగో నా కార్డ్' అంటూ ఇచ్చేసి స్టయిల్ కొట్టేవాళ్లు. కాని, నిజం చెప్పాలంటే ఆ కార్డుల ఫ్యూచర్ బాగుండేది కాదు. రోజుల తరబడి జేబులో మురిగి, కాఫీ కప్పుల కింద నలిగి, చివరికి ఏ డస్ట్‌బిన్‌లోనో ఎండ్ అయ్యేది. అలాంటప్పుడు వాటికోసం అనవసరంగా ఖర్చు ఎందుకు చేయటం. కేవలం, ఒక్క టాప్‌తోనే మీ పేరు, నంబర్, వెబ్‌సైట్, సోషల్ మీడియా అన్నీ ఎదుటివారి మొబైల్‌లో బజ్ అయ్యే మాయ చేస్తుంది ఈ 'టాప్‌మో స్మార్ట్ బిజినెస్ కార్డ్'. ఇందులో చిన్న లోగో, క్యూ ఆర్ కోడ్, లైఫ్‌టైమ్ వాలిడిటీ అన్నీ రెడీ! యాప్ డౌన్‌లోడ్ అనే తలనొప్పి లేదు, 'కార్డులు అయిపోయాయి' అనే టెన్షన్ లేదు. ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవచ్చు కూడా. ధర కేవలం రూ. 599 మాత్రమే! స్మాల్ బిజినెస్ ఓనర్స్‌కు కస్టమర్ డేటా, ఫైనాన్స్ రికార్డులు, ప్రాజెక్ట్ ఫైల్స్ అన్నీ రక్షించుకోవాలంటే పెద్ద సర్వర్ అవసరమా? లేనే లేదు! బిజినెస్ డీటైల్స్ అన్నీ ఒకే చోట, సురక్షితంగా ఉంచాలంటే 'అప్రికార్న్ ఏజిస్ ప్యాడ్‌లాక్' బెస్ట్ ఆప్షన్. 480 జీబీ స్టోరేజ్, 256%-%బిట్ ఎన్‌క్రిప్షన్, రగ్‌డ్ బాడీ, టూ స్టెప్ వెరిఫికేషన్‌తో ఏ ఫైల్ అయినా సేఫ్‌గా స్టోర్ చేస్తుంది. ఇది కేవలం స్టోరేజ్ సర్వర్ మాత్రమే కాదు, చిన్న బిజినెస్‌కి నమ్మకమైన డేటా గార్డు. ఆఫీస్‌లోనైనా, ఇంట్లోనైనా, ట్రావెల్‌లోనైనా సులభంగా ఉపయోగించవచ్చు. చిన్న, పోర్టబుల్ బాడీతో జేబులోనైనా పెట్టుకుని క్యారీ చేయవచ్చు. ఏకకాలంలో డేటా యాక్సెస్, బ్యాకప్, షేర్ అన్నీ సులభం. ధర రూ. 49,325.

# భారత్ నా మాతృభూమి, దేవాలయం లాంటిది

# పాకిస్తాన్ మాజీ క్రికెటర్ సంచలన వ్యాఖ్యలు

భారత మూలాలున్న పాకిస్తాన్ మాజీ క్రికెటర్ డానిష్ కనేరియా సంచలన వ్యాఖ్యలు చేశాడు. ఇటీవలికాలంలో తరుచూ పాకిస్తాన్ క్రికెట్ బోర్డును ఎండగడుతూ, భారత్‌పై ప్రేమను వ్యక్తపరుస్తున్న డానిష్.. తాజాగా మరోసారి అలాంటి వ్యాఖ్యలే చేశాడు. భారత్‌పై అతి ప్రేమను ఒలకబోస్తున్నాడని ?కొందరు పాకిస్తానీలు కామెంట్లు చేస్తున్న నేపథ్యంలో డానిష్ ఇలా స్పందించాడు. ఇటీవలికాలంలో కొందరు పాకిస్తానీలు నన్ను ప్రశ్నిస్తున్నారు. భారత మూలాలున్నా, క్రికెటర్‌గా ఎదిగేందుకు పాకిస్తాన్ ఇన్ని అవకాశాలు ఇస్తే.. భారత్‌కు సానుకూలంగా ఎందుకు మాట్లాడతావని నిలదీస్తున్నారు. భారత పౌరసత్వం కోసం ప్రయత్నిస్తున్నాని కామెంట్లు చేస్తున్నారు. నాపై సోషల్‌మీడియా వేదికగా జరుగుతున్న ఈ మాటల దాడిపై స్పందించాల్సిన సమయం వచ్చింది. ముందుగా పాకిస్తాన్ ప్రజలకు నేను కృతజ్ఞుడిని. వారి నుంచి నాకు ఎంతో ప్రేమ లభించింది. అయితే కొందరు మాత్రం నా పట్ల చాలా వ్యతిరేక భావంతో వ్యవహరించారు. ముఖ్యంగా



పాకిస్తాన్ క్రికెట్ బోర్డు. పీసీబీలోని కొందరు అధికారుల నుంచి నేను తీవ్ర వివక్షను ఎదుర్కొన్నాను. ఓ దశలో బలవంతంగా మతం మార్చించేందుకు కూడా ప్రయత్నాలు జరిగాయి. కొందరు నేను భారత పౌరసత్వం ఆశిస్తున్నట్లు దుష్ప్రచారం చేస్తున్నారు. కానీ ప్రస్తుతానికి నాకు అలాంటి ఉద్దేశం లేదు. భవిష్యత్తులో అలాంటి అవసరం ఉన్నా, %జూూా% లాంటి చట్టాలు అందుబాటులో ఉన్నాయి. పౌరసత్వం కోసం నేను భారత్‌కు అనుకూలంగా వ్యాఖ్యలు చేస్తున్నానడం చాలా తప్పు. భారత్ నా పూర్వీకుల భూమి. అది నాకు దేవాలయం లాంటిది. పాకిస్తాన్ నా జన్మభూమే. కానీ భారత్ నా మాతృభూమి అంటూ తన '%శ%' ఖాతాలో రాసుకొచ్చాడు. కాగా, డానిష్ కనేరియా పాకిస్తాన్‌లో పుట్టి పెరిగనప్పటికీ.. అతని పూర్వీకుల మూలాలు భారత్‌లోని గుజరాత్ ప్రాంతంలో ఉన్నట్లు తెలుస్తుంది. 1980 డిసెంబర్ 16న పాకిస్తాన్‌లోని లాహోర్‌లో జన్మించిన డానిష్.. 61 టెస్టుల్లో 261 వికెట్లు, 18 వన్డేల్లో 15 వికెట్లు తీసి పాక్ తరపున గొప్ప స్పిన్నర్‌గా పేరు తెచ్చుకున్నాడు. అయితే స్పాట్ ఫిక్సింగ్ వివాదంలో ఇరుక్కోవడంతో అతని కెరీర్ అర్ధంతరంగా ముగిసింది. దీని కారణంగా అతను జీవితకాల నిషేధం ఎదుర్కొన్నాడు. ప్రస్తుతం అతను కుటుంబంతో పాటు అమెరికాలో ఉంటున్నాడు.

# మహిళల వరల్డ్ కప్... పాక్‌తో మ్యాచ్‌లో భారత్ ఫస్ట్ బ్యాటింగ్

ఇంటర్నెట్ డెస్క్: మహిళల వన్డే ప్రపంచ కప్‌లో మరో ఆసక్తికరమైన పోరుకు వేళైంది. కొలంబో వేదికగా భారత్ – పాకిస్థాన్ మ్యాచ్ మరికాసేపట్లో జరగనుంది. పురుషుల ఆసియా కప్‌లో ఇరు జట్ల మధ్య వివాదాలు చోటు చేసుకోవడం తెలిసిందే. ఇప్పుడు మహిళా జట్ల మధ్య పోటీపైనా అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. ఈ క్రమంలో టాస్ నెగ్గిన పాకిస్థాన్ బౌలింగ్ ఎంచుకుంది. దీంతో తొలుత టీమ్ఇండియా బ్యాటింగ్ చేయనుంది. శ్రీలంకపై హాఫ్ సెంచరీ చేసిన అమన్ జ్యోత్‌కు బదులు రేణుకా సింగ్ ఠాకూర్ తుది జట్టులోకి వచ్చింది.

**తుది జట్లు:**

భారత్: ప్రతీకా రావల్, స్మృతి మంధాన, హర్లీన్ డియోల్, హర్మన్ ప్రీత్ కౌర్ (కెప్టెన్), జేమీమా రోడ్రిగ్స్, దీప్తి శర్మ, రిచా ఘోష్ (వికెట్ కీపర్), స్నేహ్ రాణా, రేణుకా సింగ్, క్రాంతి గౌడ్, శ్రీ చరణి

పాకిస్థాన్: మునీబా అలీ, సదాఫ్ షమ్మాస్, సిద్రా అమిన్, అలియా రియాజ్, సిద్రా నవాజ్ (వికెట్ కీపర్), ఫాతిమా సనా (కెప్టెన్), నటాలియా పర్వేజ్, దయానా బేగ్, నష్రా సంధు, సాదియా ఇక్బాల్



**అలాంటి ప్రశ్నలకు అవకాశం లేదు**

భారత్ – పాకిస్థాన్ జట్ల మధ్య మ్యాచ్‌కు ముందు ప్రెస్ కాన్ఫరెన్స్‌లు జరిగాయి. టీమ్ఇండియా తరఫున బౌలింగ్ కోచ్ అవిష్కర్ సాల్వి హాజరయ్యాడు. అతడి ముందు పాక్‌కు చెందిన ఓ జర్నలిస్ట్ 'ఆసియా కప్' వివాదాలను తీసుకొచ్చేందుకు ప్రయత్నించారు. అయితే, మీడియా మేనేజర్ వెంటనే కలగజేసుకొని 'ఆ ప్రశ్నకు ఇక్కడ సమాధానం ఇవ్వడం జరగదు' అని స్పష్టం చేశారు. భారత్ – పాక్ మధ్య ఇప్పటి వరకు అంతర్జాతీయంగా 27 మ్యాచుల్లో తలపడ్డాయి. అయితే, 24-3 తేడాతో భారత్‌దే ఆధిపత్యం. ఇక వన్డేల్లో ఒక్కసారి కూడా భారత్‌పై పాక్ గెలవలేదు. ఆ మూడు మ్యాచులు కూడా టీ20ల్లోనే విజయం సాధించింది.

# స్పోర్ట్స్

## వన్డే కెప్టెన్‌గా ఎంపిక..

## శుబ్‌మన్ గిల్ 'బోల్డ్' రియాక్షన్



టీమిండియా వన్డే కెప్టెన్‌గా ఎంపిక కావడం పట్ల శుబ్‌మన్ గిల్ హర్షం వ్యక్తం చేశాడు. వన్డేల్లోనూ జట్టుకు సారథ్యం వహించడం తనకు దక్కిన గొప్ప గౌరవమని పేర్కొన్నాడు. వరల్డ్‌కప్ గెలవడమే లక్ష్యంగా ముందుకు సాగుతానని ఈ సందర్భంగా గిల్ పేర్కొన్నాడు.
కాగా ఆస్ట్రేలియా పర్యటన నేపథ్యంలో భారత క్రికెట్ నియంత్రణ మండలి వన్డే, టీ20 జట్లను శనివారం ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, అనూహ్య రీతిలో రోహిత్ శర్మను కెప్టెన్సీ నుంచి తొలగించిన బోర్డు.. అతడి స్థానంలో గిల్‌కు సారథ్య బాధ్యతలు అప్పగించింది. వన్డే వరల్డ్‌కప్-2027 టోర్నీని దృష్టిలో పెట్టుకుని ముందుగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ వెల్లడించాడు.

**ప్రపంచకప్ గెలవడమే లక్ష్యం**

ఈ నేపథ్యంలో తాను వన్డే కెప్టెన్‌గా ఎంపిక కావడం పట్ల టెస్టు సారథి శుబ్‌మన్ గిల్ స్పందించాడు. "వన్డే క్రికెట్‌లో జాతీయ జట్టును ముందుకు నడిపించడం నాకు దక్కిన గొప్ప గౌరవం. చాంపియన్ జట్టుకు సారథిగా ఎంపిక కావడం గర్వంగా ఉంది. నేను కూడా జట్టును గొప్పగా ముందుకు నడిపించాలనే ఆశిస్తున్నా. వరల్డ్‌కప్ కంటే ముందు మేము 20 వరకు వన్డేలు ఆడబోతున్నాము. ప్రపంచకప్ గెలవడమే లక్ష్యంగా ముందుకు సాగుతాం. ప్రతి ఒక్క ఆటగాడు తమ అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వాలనే కోరుకుంటాడు. నేను కూడా అంతే. సౌతాఫ్రికాలో జరిగే ఐసీసీ టోర్నీకి మేము పూర్తిస్థాయిలో సన్నద్ధమవుతాము. వరల్డ్‌కప్ గెలుస్తాం" అని శుబ్‌మన్ గిల్ పేర్కొన్నాడు.

**రోహిత్ ఖాతాలో రెండు**

కాగా చివరగా 2011లో మహేంద్ర సింగ్ ధోని సారథ్యంలో వన్డే వరల్డ్‌కప్ గెలిచిన టీమిండియా.. 2023లో సొంతగడ్డపై రోహిత్ శర్మ కెప్టెన్సీలో రన్నరప్‌గా నిలిచింది. అయితే, ఈ ఏడాది ఐసీసీ వన్డే చాంపియన్స్ ట్రోఫీ-2025లో మాత్రం విజేతగా నిలిచింది. తద్వారా కెప్టెన్‌గా రోహిత్ శర్మ ఖాతాలో రెండు ఐసీసీ టైటిళ్లు చేరాయి. అంతకుముందు టీ20 ప్రపంచకప్-2024 టోర్నీలోనూ కెప్టెన్ హోదాలో రోహిత్ భారత్‌ను చాంపియన్‌గా నిలిపిన సంగతి తెలిసిందే.

**అనూహ్య రీతిలో**


ఆ తర్వాత అంతర్జాతీయ టీ20 ఫార్మాట్‌కు వీడ్కోలు పలికిన రోహిత్ శర్మ.. ఇటీవలే టెస్టులకు కూడా రిటైర్మెంట్ ప్రకటించాడు. వన్డేల్లో కొనసాగుతానని స్పష్టం చేసిన రోహిత్ శర్మ పది కిలోల బరువు తగ్గి ఫిట్‌నెస్‌ను మరింత మెరుగుపరచుకున్నాడు. వన్డే వరల్డ్‌కప్-2027 ఆడటమే లక్ష్యంగా తనను తాను తీర్చిదిద్దుకుంటున్న తరుణంలో అనూహ్య రీతిలో కెప్టెన్సీ కోల్పోయాడు. కాగా 2027లో సౌతాఫ్రికా- జింబాబ్వే- నమీబియా ఉమ్మడిగా వన్డే వరల్డ్‌కప్ టోర్నీకి ఆతిథ్యం ఇవ్వబోతున్నాయి.



# నాగశౌర్య ‘బ్యాడ్ బాయ్ కార్తిక్’ టీజర్ వచ్చేది అప్పుడే.!

యువ హీరో నాగశౌర్య ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. గతంలో ఆయన నటించిన పలు సినిమాలు బాక్సాఫీస్ వద్ద నిరాశ పర్చడంతో ఎలాగైన హిట్ కొట్టాలానే కసితో ఉన్నాడు. ఈ క్రమంలోనే వరుస సినిమాలను ఓకే చేస్తున్నాడు. ఈ క్రమంలోనే కొత్త దర్శకుడు రామ్ దేశిన డైరెక్షన్‌లో నాగశౌర్య ‘బ్యాడ్ బాయ్ కార్తిక్’ అనే ఓ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో నటిస్తున్నాడు. శ్రీవైష్ణవి ఫిల్మ్స్ పతాకంపై శ్రీనివాసరావు చింతలపూడి నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. అయితే తాజాగా ఈ మూవీ నుంచి టీజర్ అప్‌డేట్‌ను పంచుకుంది చిత్రయూనిట్. ఈ సినిమా టీజర్‌ను రేపు ఉదయం 11.57 గంటలకు విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది.

# ఓటీటీలోకి ‘త్రిబాణధారి బార్బరిక్’.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే.!



నటులు సత్యరాజ్, ఉదయభాను, వశిష్ఠ ఎన్.సింహ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం త్రిబాణధారి బార్బరిక్. ఈ సినిమాకు మోహన్ శ్రీవత్స దర్శకత్వం వహించగా.. సత్యం రాజేశ్, సాంచీ రాయ్, వీటీవీ గణేశ్, క్రాంతి కిరణ్, మేఘన తదితరులు కీలక పాత్రల్లో నటించారు. విజయ్ పాల్ రెడ్డి అడిదెల నిర్మించగా ఇన్‌ఫ్యూజన్ బ్యాండ్ సంగీతం అందించింది. ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద నిరాశను పరిచింది. మరోవైపు ఈ సినిమా డిజాస్టర్ అవ్వడం వలన మనస్థాపం చెందిన దర్శకుడు భావోద్వేగానికి గురవ్వడంతో పాటు తన కష్టానికి తగిన ఫలితం దక్కలేదని మీడియా ముందే చెప్పుతో కొట్టుకున్నారు. దీంతో ఈ మూవీ గురించి వైరల్ అయింది. అయితే వివాదాస్పదంగా మారిన ఈ చిత్రం తాజాగా ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ వేదిక సన్ నెక్ట్స్‌లో ఈ చిత్రం అక్టోబర్ 10 నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. శ్యామ్ కుమార్ (సత్యరాజ్), పేరుగాంచిన మానసిక వైద్య నిపుణుడు. తన కొడుకు, కోడలు మరణించడంతో, మనవరాలు సుధ (మేఘన)ని అతను ప్రేమగా, జాగ్రత్తగా పెంచుకుంటున్నాడు. ఒక రోజు సుధ స్కూల్‌కు వెళ్లిన తర్వాత అదృశ్యమవుతుంది. దీంతో ఆందోళన చెందిన శ్యామ్ వెంటనే పోలీసులను సంప్రదిస్తాడు. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభిస్తారు. అయితే, ఆ తర్వాత ఏం జరిగింది? సుధ అదృశ్యానికి గల కారణం ఏమిటి? ఈ ఊరిలోని రహస్యమైన వ్యక్తి రామ్ (వశిష్ఠ ఎన్. సింహా) లేదా కుఖ్యాత లేడీ డాన్ వాకిలి పద్మ (ఉదయభాను)కు ఈ ఘటనతో ఏదైనా సంబంధం ఉందా? వీరిద్దరూ డబ్బు కోసం చేస్తున్న రహస్య, అక్రమ వ్యవహారాలు ఏమిటి? సుధ మిస్సింగ్ కేసులో దాగిన నిజాలు ఏమిటి? శ్యామ్ తన మానసిక నైపుణ్యాన్ని ఉపయోగించి ఈ కేసును ఛేదించగలిగాడా? లేక ఆ రహస్యం అలాగే మిగిలిపోయిందా? అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.



# తమిళ నటుడు సూరి, సుహాస్ సినిమా షూటింగ్‌లో ప్రమాదం.. సముద్రంలో పడవ బోల్తా..

ప్రముఖ తమిళ నటుడు సూరి మరియు తెలుగు నటుడు సుహాస్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ‘మండాడి’ సినిమా షూటింగ్‌లో పెద్ద ప్రమాదం జరిగింది. తమిళనాడులోని రామనాథపురం జిల్లా, తొండి సముద్రతీర ప్రాంతంలో కీలక సన్నివేశాలు చిత్రీకరిస్తున్న సమయంలో సాంకేతిక నిపుణులు ప్రయాణిస్తున్న పడవ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో పడవలో ఉన్న ఇద్దరు వ్యక్తులు నీట మునిగిపోయారు. అలాగే, సుమారు కోటి రూపాయల విలువైన కెమెరాలు, ఇతర సాంకేతిక సామాగ్రి పూర్తిగా ధ్వంసమై, నీటిలో మునిగిపోయాయి. దీంతో యూనిట్ సభ్యులు వెంటనే అప్రమత్తమై నీట మునిగిన ఇద్దరిని కాపాడటంతో ప్రాణనష్టం తప్పింది. నటులు సూరి, సుహాస్ ఈ సమయంలో పడవలో లేకపోవడం వల్ల సురక్షితంగా ఉన్నారు. జాతీయ అవార్డు గ్రహీత వెట్రిమారన్ నిర్మాతగా, మాతిమారన్ పుగళేంధి దర్శకత్వంలో ఈ సినిమా రూపొందుతోంది. ఈ సినిమా ద్విభాషా చిత్రంగా (తమిళం, తెలుగు) తెరకెక్కుతోంది. ఈ చిత్రంలో సూరి హీరోగా నటిస్తుండగా.. సుహాస్ విలన్‌గా నటిస్తున్నాడు.



# డ్యూడ్ ‘సింగారి చిన్నదాని’ గురించి విన్నావా?




తమిళ డబ్బింగ్ చిత్రాల ద్వారా ప్రదీప్ రంగనాథన్ టాలీవుడ్‌కు దగ్గరయ్యాడు. ఈ క్రమంలోనే లవ్‌టుడే, రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్ చిత్రాలతో మెప్పించాడు. అయితే, ఆయన తాజాగా డ్యూడ్ అనే కొత్త సినిమాతో వస్తున్న విషయం తెలిసిందే. ఈ మూవీ నుంచి మరో సాంగ్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ మూవీని ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తుండగా.. దర్శకుడు కీర్తీశ్వరన్ తెరకెక్కిస్తున్నారు. ప్రేమలు సినిమాతో గుర్తింపు పొందిన మమితా బైజు హీరోయిన్‌గా నటిస్తుంది. సంగీతం సాయి అభ్యంకర్ అందిస్తున్నారు. దీపావళి సందర్భంగా అక్టోబర్ 17న ఈ చిత్రం విడుదల కానుంది.

# జాక్వెలిన్ ఫెర్నాండేజ్ అందం చూడతరమా..? ఫ్యాషన్ వీక్‌లో మెరుపులు



గ్లామరస్ రోల్స్‌తోపాటు నటనకు ఆస్కారమున్న పాత్రలు చేస్తూ ఇండియావైడ్‌గా సూపర్ క్రేజ్ సంపాదించుకున్న భామల్లో ఒకరు జాక్వెలిన్ ఫెర్నాండేజ్ ఎప్పటికప్పుడు కొత్త కొత్త లుక్స్‌లో కనిపిస్తూ సోషల్ మీడియాను షేక్ చేస్తుంటుంది. లండన్ ఫ్యాషన్ వీక్ అనామిక ఖన్నా షోలో హొయలు పోతూ కెమెరాకు ఫోజులిచ్చిన జాక్వెలిన్ ఫెర్నాండేజ్ తాజాగా మరో ఈవెంట్‌లో తళుక్కున మెరిసింది. ఈసారి పారిస్ ఫ్యాషన్ వీక్ 2025లో బ్లాక్ కాస్ట్యూమ్స్‌లో సందడి చేసింది. జాక్వెలిన్ ఫెర్నాండేజ్ వేలాడుతున్న హియర్ రింగ్స్‌తో చేతిలో హ్యాండ్ పర్స్ పట్టుకొని లైటింగ్స్ మధ్య హొయలు పోతూ కెమెరాలకు ఫోజులిచ్చింది. బ్లాక్ డ్రెస్‌లో నక్షత్రంలా మెరిసిపోతూ కుర్రకారు మతులు పోగొడుతోంది. కిక్, రేస్, రైడ్, వెల్‌కమ్, హౌస్‌ఫుల్ సినిమాలతో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్న జాక్వెలిన్ త్వరలో తెలుగులో ఓ సినిమా చేసేందుకు రెడీ అవుతుందంటూ సోషల్ మీడియాలో ఓ వార్త హల్ చల్ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ భామ టాలీవుడ్ డైరెక్టర్‌తో ఫీ మేల్ సెంట్రిక్ సబ్జెక్టుతో ఓ సినిమా చేసేందుకు రెడీ అయిందని తెలుస్తుండగా.. దీనిపై రానున్న రోజుల్లో ఏమైనా క్లారిటీ వస్తుందేమో చూడాలి.

Printed, Published & Owned by V. SAI KRISHNAREDDY, Printed at SAI KRISHNA PRINTERS, Door No. 7-7-86/1, Near Collector Chowk, Adilabad (T.S) 504001 Published at H.No. 1-2-125/1, Pithruchaya Nilayam, Shanti Nagar, Adilabad-504001 (T.S) Editor: V. SAI KRISHNA REDDY, RNINO. TELTEL/2012/44706, CELL:7073352171, Email: akshararekhadaily@gmail.com